11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 86 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల మంగళవారం 2 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :86 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA TUE 2 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

- 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య
- తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలనే ఆకాంక్షతో తాను కోరితే ప్రజలు కూటమి అభ్యర్థులను 164 సీట్లలో గెలిపించి తమకు అపూర్వ మద్దతును అందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్ని సీట్లు ఇవ్వడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారని, అయితే ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. గత 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. సంక్షేమం కోసం దేశంలో ఎవరూ ఈ స్థాయిలో నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆయన తెలిపారు.ప్రతి ఏడాది రూ. 33 వేల కోట్ల చొప్పున ఐదేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రతీ నెల 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 59 శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్లను ఎన్టీఆర్ ప్రారంభించగా, తమ ప్రభుత్వం వాటిని మరింత పెంచిందని ఆయన అన్నారు.గత పాలకులు పెన్షన్‌ను కేవలం రూ.250 మాత్రమే పెంచారని, కానీ కూటమి ప్రభుత్వం ఒకేసారి

వివరాలు 2లో..




## పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని వ్యాఖ్య
- నటనతో కష్టపడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

పెన్ పవర్ డెస్క్:ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15–20 ఏళ్లు అధికారంలో ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏలూరు జిల్లాలో 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,

వివరాలు 2లో..



బాపట్ల జిల్లాలో ఎగసిపడుతున్న అలలు...

## పలు బీచ్ ల మూసివేత


- తీవ్ర వాయుగుండంగా బలహీనపడిన దిత్వా తుపాను
- బాపట్ల తీరంలో ఎగసిపడుతున్న అలలు
- వాడరేవులో సముద్రం ముందుకు రావడంతో బీచ్‌ల మూసివేత
- నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలు

పెన్ పవర్ డెస్క్:దిత్వా తుపాను తీవ్ర వాయుగుండంగా బలహీనపడినప్పటికీ, తుపాను అవశేషం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అల్లకల్లోలంగా మారింది. ముఖ్యంగా బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం సముద్ర

వివరాలు 2లో..

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

- కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హోటళ్లకు బెదిరింపులు
- రంగంలోకి దిగిన బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు
- ఇటీవలే కలెక్టరేట్, టీటీడీకి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన వైనం



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హోటళ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హోటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హోటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హోటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హోటళ్లకు

వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు శశి థరూర్ గుడ్ బై చెప్పనున్నారా?

కీలక సమావేశాలకు డుమ్మా!



వివరాలు 2లో..

- వరుసగా రెండు కీలక సమావేశాలకు శశి థరూర్ గైర్హాజరు
- కాంగ్రెస్‌ను వీడతారంటూ ఊహాగానాల జోరు
- వచ్చే ఏడాది కేరళ ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యత

## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం



- కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం
- హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు
- రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం

పెన్ పవర్ డెస్క్:విశాఖలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. సుమారు రూ. 7 కోట్ల నిధులతో ఈ గ్లాస్ బ్రిడ్జిని కైలాసగిరిపై నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు.

వివరాలు 2లో..



## కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు

- గుండ్లపాడు జంట హత్యల కేసులో కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కీలక పరిణామం
- విచారణకు పూర్తిగా సహకరిస్తానని వెల్లడించిన వెంకట్రామిరెడ్డి
- నిందితుడిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులకు కోర్టు ఆదేశం
- ఇంకా లొంగిపోని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వివరాలు 2లో..

## ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- శీతాకాల సమావేశాల తొలిరోజే మోదీపై విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు
- గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ
- బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ
- మోదీ తీరు కపటత్వమంటూ జైరాం రమేశ్ ఫైర్



పెన్ పవర్ డెస్క్:పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి 'నాటకానికి' తెరలేపారని ఆయన

వివరాలు 2లో..

## ఢిల్లీ నీళ్లలో యురేనియం మాత్రమే కాదు... తీవ్రస్థాయిలో విష పదార్థాలు!

- ఢిల్లీ భూగర్భ జలాలపై సీజీడబ్ల్యూబీ తాజా నివేదిక హెచ్చరిక
- 15 శాతం నీటి నమూనాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం
- సీసం, నైట్రేట్, ఫ్లోరైడ్ వంటి ఇతర రసాయనాలు కూడా అధికం
- కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని నిపుణుల ఆందోళన



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగించేలా ఉంది. కేంద్ర భూగర్భ జల మండలి (%జ+ఔదీ%) 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.యురేనియంతో పాటు నైట్రేట్, ఫ్లోరైడ్, సీసం (లెడ్) వంటి ఇతర విష రసాయనాలు కూడా అధిక మోతాదులో

వివరాలు 2లో..

## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు



- తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదన్న జగన్
- ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు.

వివరాలు 2లో..

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

- 20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు
- సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక
- పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్

వివరాలు 2లో..



## పోటాపోటీ ఉచితాలు దేశానికి ప్రమాదకరం

ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి హెచ్చరిక



- ఉచితాలు రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్య
- అప్పులు చేసి తాయిలాలు పంచడం భవిష్యత్ తరాలపై భారం
- ప్రధాని మోదీ సైతం ఇప్పుడు ఉచితాల బాట పట్టారని విమర్శ

వివరాలు 2లో..

# కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు

పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ8 నిందితుడిగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి సోమవారం పల్నాడులోని స్థానిక కోర్టులో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.
సోమవారం మధ్యాహ్నం ఒంటరిగా కోర్టుకు వచ్చిన వెంకట్రామిరెడ్డి, న్యాయమూర్తి ఎదుట లొంగిపోతున్నట్లు తెలిపారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూనే, దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేశారు. దీంతో, ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను
కోర్టు ఆదేశించింది. ఈ జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఏ8, ఏ9 నిందితులుగా ఉన్నారు. గతంలో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందగా, దానిని పోలీసులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం రెండు రోజుల క్రితం వారి బెయిల్‌ను రద్దు చేసింది. రెండు వారాల్లోగా పోలీసుల ఎదుట లొంగిపోయి, విచారణకు సహకరించాలని ఆదేశించింది.
వెంకట్రామిరెడ్డి లొంగిపోయినప్పటికీ, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంకా లొంగిపోలేదు. సుప్రీంకోర్టు విధించిన గడువు ఇంకా ఉండటంతో ఆయన హైదరాబాద్ లేదా బెంగళూరులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.
ఈ ఏడాది మే నెలలో వెల్దుర్తి మండలం గుండ్లపాడులో టీడీపీకి చెందిన ఇద్దరు సోదరులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 10 మందిపై కేసు నమోదు కాగా, పిన్నెల్లి సోదరులు కూడా నిందితులుగా ఉన్నారు. వెంకట్రామిరెడ్డి లొంగుబాటుతో కేసు దర్యాప్తు వేగవంతం కానుంది.

## ఎడిటర్ వ్యూ

# వైసీపీ ఇంటర్నల్ డిస్కర్షన్: అంబటితో ప్రయోజనం ఏంటి ..?

పార్టీ తరఫున గళం వినిపించే నాయకుల ద్వారా ఆ పార్టీకి మేలు జరగాలి. కనీసంలో కనీసం ఓటు బ్యాంకు అయినా.. దక్కాలి. పోనీ.. కొత్త ఓటు బ్యాంకు లేకపోయినా.. రాకపోయినా.. ఉన్న దానినైనా కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో వైసీపీ నాయకులు కొందరు చేస్తున్న అతివిమర్శలు ఆ పార్టీకి శరాఘాతంగా మారుతున్నాయి. మాజీమంత్రి అంబటి రాంబాబు ఈ విషయంలో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారని.. వైసీపీ నాయకులే చెబుతున్నారు. అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలతో వైసీపీ నాయకుల మాట ఎలా ఉన్నా.. పార్టీ ప్రస్థానం, పార్టీ గ్రాఫ్ దారుణంగా దెబ్బతింటున్నాయని నాయకులు చెబుతున్నారు. గత నెలలో ఆయన తిరుమల పర్యటనకు వెళ్లి వచ్చాక చేసిన వీడియో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులు వేసింది. ఇదేసమయంలో వైసీపీ హయాంలో తిరుమలను భ్రష్టు పట్టించారన్న చర్చ మరోసారి తెరమీదికి వచ్చింది. దీంతో సదరు వీడియో ను తొలగించాల్సి వచ్చింది. ఇక, రాజధాని అమరావతికి భూములు మరిన్ని తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. రాజధానిని కేవలం మునిసిపాలిటీగా కాదు.. మహానగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న నేపథ్యంలో మరిన్ని భూములు అవసరమని చంద్రబాబు చెబుతున్నారు. అయితే.. దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పలేదు. వాస్తవానికి పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత.. మూడు రాజధానులను భుజాలపైకి ఎత్తుకున్నారు. దీంతో అమరావతి ఉద్యమం వచ్చింది వైసీపీ ఓటమికి ఇది ప్రధానంగా దారి తీసింది.
పోనీ.. ఆ తర్వాతైనా పార్టీలో మార్పు కనిపించాలి. ఇది ఎలా ఉన్నా.. మరోసారి అంబటి రాంబాబు అమరావతి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "నా కర్మ కాకపోతే ఏపీకి అంతర్జాతీయ స్థాయి రాజధాని దేనికి?మనం అంత గొప్పా?మనకి ఢిల్లీ కంటే పెద్ద రాజధాని అవసరమా?తినడానికి తిండి లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె కావాలంటే ఇదేగా?" అంటూ చాలా అవహేళనగా మాట్లాడారు. ఇది రాజధానిలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చింది. దీంతో పార్టీకి మరింత ఇబ్బంది తలెత్తింది. ఈ నేపథ్యంలో అంబటితో ప్రయోజనం ఏంటన్నది వైసీపీలో జరుగుతున్న చర్చ.

# ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

- మొదటి పేజి తరువాయి
రూ. 4 వేల పెన్షన్‌ను ప్రకటించి అమలు చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు కష్టపడవద్దనే ఉద్దేశంతో ఏడాదికి 3 నెలలు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన ఐదారు గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు.
స్త్రీ శక్తి ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి రూ.855 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. 16,347 మందికి డీఎస్సీ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.
పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14 వేలు జమ చేశామని ఆయన అన్నారు. పంచసూత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టామని, ప్రతి రైతును కలిసి అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

**బాధితురాలికి భరోసా**

ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మికి పెన్షన్ అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మి కొడుకు, కూతురు నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు. కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

# కాంగ్రెస్‌కు శశి థరూర్ గుడ్ బై చెప్పనున్నారా?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ అధిష్ఠానానికి మధ్య విభేదాలు తారస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు. కానీ, అంతకుముందు రోజే ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన ఒక కార్యక్రమానికి ఆయన హాజరై, మోదీని ప్రశంసించడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పార్టీ అధ్యక్ష పదవికి ఖర్గేపై పోటీ చేయడం, జీ-23 బృందంలో సభ్యుడిగా ఉండటం, పలు జాతీయ అంశాలపై పార్టీ వైఖరికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడటం వంటివి అధిష్ఠానానికి, థరూర్‌కు మధ్య దూరాన్ని పెంచాయి. "కొందరికి దేశం కన్నా మోదీనే ముఖ్యం" అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు థరూర్‌ను ఉద్దేశించినవేనని భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, థరూర్ కాంగ్రెస్‌లో కొనసాగుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

- మొదటి పేజి తరువాయి
ఈ గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. గ్లాస్ బ్రిడ్జ్ ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. 250 కి.మీ. వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. గ్లాస్ బ్రిడ్జ్ పైకి ఒకేసారి 40 మంది ఎక్కవచ్చు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకుని నిలబడేలా గ్లాస్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. కైలాసగిరిపై త్వరలోనే త్రిశూల్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

# పోటాపోటీ ఉచితాలు దేశానికి ప్రమాదకరం

రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు.
ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలి" అని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు.
ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.

# ఢిల్లీ నీళ్లలో యురేనియం మాత్రమే కాదు... తీవ్రస్థాయిలో విష పదార్థాలు!

- మొదటి పేజి తరువాయి
ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది. దేశంలోనే అత్యధికంగా 9.3 శాతం నీటి నమూనాల్లో సీసం ఉన్న ప్రాంతంగా ఢిల్లీ నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వ్యవసాయంలో వాడే ఎరువులు, శుద్ధి చేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు భూమిలోకి ఇంకడం వల్లే నైట్రేట్, సీసం వంటివి నీటిలో కలుస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కలుషిత నీటిని దీర్ఘకాలం పాటు తాగడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఎముకల బలహీనత, చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు తమ ఇళ్లలోని బోరు నీటిని తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని, శుద్ధి చేయడానికి ఆర్వో వంటి అధునాతన ఫిల్టర్లను ఉపయోగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా భూగర్భ జలాల వాడకంపై నియంత్రణ విధించి, కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

# పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- మొదటి పేజి తరువాయి
ప్రస్తుతం బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తలసరి ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 58 లక్షలకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొందరు నటనతో కష్టపడుతున్నట్లు కనిపిస్తారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణలో ప్రభుత్వం 10 ఎకరాల భూమిని వేలం వేస్తే రూ.1,350 కోట్ల రాబడి సమకూరిందని, ఇదంతా గతంలో తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి వల్లే సాధ్యమైందని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో గూగుల్ సంస్థ రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిందని వెల్లడించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు చెప్పారు. అమరావతిని కూడా ఉద్యోగాల కల్పనకు కేంద్రంగా మార్చబోతున్నామని అన్నారు. మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తవుతాయని తెలిపారు. గత పాలకుల ఐదేళ్ల హయాంలో అభివృద్ధి ఊసే లేదని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనకు, కూటమి 18 నెలల పాలనకు వ్యత్యాసం ఉందని అన్నారు. జనవరిలోగా రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ పూడ్చి బాగు చేస్తామని, అవసరమైతే కొత్త రహదారులు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవిని ప్రాజెక్టును తీసుకు వస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జీవన ప్రమాణాలు పెరగాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. గంజాయిపై గత పాలకులు కఠినంగా వ్యవహరించలేదని ఆరోపించారు. గంజాయి డాన్‌గా మారిన ఒక మహిళ కూడా ఇప్పుడు బయటకు వచ్చారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఒక్క ఘటన చూస్తే అర్థమవుతుందని అన్నారు.
రైతులు డిమాండ్ ఆధారిత పంటలు వేసి ఎక్కువ ప్రయోజనం పొందాలని సూచించారు. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించాలని అన్నారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ వ్యయాన్ని తగ్గించుకుని, దిగుబడి పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆక్వా కల్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.850 కోట్లను భరిస్తోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని రైతులకు సూచించారు. కొబ్బరి, కోకో, కాఫీ వంటి పంటలు ఉన్నాయని, కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి ఇస్తామని మాట ఇచ్చి దానిని అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని వెల్లడించారు. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఏలూరు వంటి జిల్లాలకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ కింద చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. కొల్లేరులో ఉన్న సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రబాబునాయుడు అన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లో నీటి ఎద్దడి సమస్య ఉండదని ఆయన అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు చూడాలని అన్నారు. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇవ్వడం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని చంద్రబాబునాయుడు అన్నారు.

# బాపట్ల జిల్లాలో ఎగసిపడుతున్న అలలు... పలు బీచ్ ల మూసివేత

- మొదటి పేజి తరువాయి
తీర ప్రాంతాల్లో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వాడరేవు వద్ద సముద్రం దాదాపు 4 అడుగుల మేర ముందుకు చొచ్చుకు రావడంతో తీర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అలల తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తమై వాడరేవు, రామాపురం, కఠారివారిపాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్‌లను పూర్తిగా మూసివేశారు. తీర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పర్యాటకులను, స్థానికులను అటువైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దిత్వా' తుపాను క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, దీని ప్రభావం దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై గణనీయంగా ఉంది. ఈ తుపాను ప్రస్తుతం చెన్నైకి 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీని ఫలితంగా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలతో పాటు దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఆయన స్పష్టం చేశారు.

**నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు**

ఈ తుపాను కారణంగా నెల్లూరు జిల్లాలో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో జిల్లాలోని జనజీవనం స్తంభించింది. నగరంలోని అయ్యప్పగుడి వద్ద ప్రధాన రహదారి నీట మునగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తల్పగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కావలిలో అత్యధికంగా 13 సెంటీమీటర్ల
వర్షపాతం నమోదు కాగా, సంగం, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఆత్మకూరు వంటి పలు మండలాల్లోనూ కుండపోత వర్షం కురిసింది. ఇప్పటికే సోమశిల, కండలేరు జలాశయాలు నిండుకుండలా మారడంతో అధికారులు వరద నీటిని పెన్నా నదిలోకి విడుదల చేస్తున్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి
పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.

# తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

- మొదటి పేజి తరువాయి
చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హోటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- మొదటి పేజి తరువాయి
ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది" అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాల కన్నా తక్కువ సమయంలో, మరికొన్నింటిని అసలు చర్చ లేకుండానే పాస్ చేశారని విమర్శించారు. 'రైతు వ్యతిరేక నల్ల చట్టాలు', జీఎస్టీ, భారత పౌర భద్రతా నియమావళి వంటి వివాదాస్పద చట్టాలను పార్లమెంటులో బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చకు పట్టుబట్టినప్పుడు, విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే దుయ్యబట్టారు. ప్రస్తుతం జరుగుతున్న 'ఎస్ఐఆర్' ప్రక్రియలో పనిభారం కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం' వంటి తీవ్రమైన అంశాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబడుతున్నామన్నారు. ఇకనైనా బీజేపీ దారి మళ్లించే నాటకాలకు స్వస్తి పలికి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దేశ వనరుల దోపిడీ వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "ప్రధాని ఎప్పుడూ పార్లమెంటుకు హాజరుకారు, విపక్షాలతో చర్చించరు. కానీ, ప్రతి సమావేశానికి ముందు పార్లమెంట్ బయట నిలబడి దేశానికి గొప్ప సందేశాలు ఇస్తారు. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరతారు. ఇదంతా కపటత్వం కాదా?" అని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా నడవకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రధాని మొండి వైఖరిదేనని స్పష్టం చేశారు. "అందరికంటే అతిపెద్ద నాటకాలరాయుడు ప్రధానే" అంటూ జైరాం రమేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# స్వామివారికి సేవ చేయడం ఎంతో అదృష్టం

పెన్ పవర్ బాపట్ల బ్యూరో డిసెంబర్ 1: శ్రీ అయ్యప్ప స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం లో గత 41 రోజులుగా మాలదారులకు నిర్వహిస్తున్న చద్ది కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాలయంలో ప్రత్యేక హెూమాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మాలదారులతో పూజలు చేశారు. చివరి రోజు చదివి ముగింపు సందర్భంగా స్వాములకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాలదారులకు చద్ది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా గత 21 సంవత్సరాలుగా తన వ్యక్తిగత నిధులతో ప్రతి సంవత్సరం మాలదారులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలమంది స్వాములు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని, రానున్న రోజులలో స్వామివారి కృపతో మరెన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వెళ్తామన్నారు. చది కార్యక్రమాన్ని తాను నిర్వహిస్తున్నప్పటికీ శివాలయంలో దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు విజయవంతం అవ్వడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పూజలలో దేవస్థానం చైర్మన్ బుర్ల రామసుబ్బారావు, గురుస్వామి కొటికం సుబ్బారావు, దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ దృష్ట్యా వరి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - కలెక్టర్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 1:దిత్వా తుఫాను కారణంగా జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిత్వా తుఫాను కారణంగా ఎక్కడ కూడా పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలను దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు. మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలపై వ్యక్తిగతంగా చాలా వివరంగా పనిచేయడమైనదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఆ రకంగా అధికారులు పనిచేయాలన్నారు. గతంలో తుఫాను ఎదుర్కొన్నాం, వరి కొనుగోలు చేశాం, పురుగు మందుల ఉత్పత్తిదారుకు సంబంధించి పనులు చేయడమైనదని వీటన్నింటికి ఒక ఎస్ ఓ పి ప్రకారం ముందుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. అధికారులందరూ ఎస్ఓపి ప్రకారం ముందు వెళ్లాలన్నారు. గ్రామ సచివాలయాలలో నైపుణ్యం కలిగిన సిబ్బంది ఉన్నారని, వారికి శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ సచివాలయం ఒక యూనిట్ గా ఏర్పాటు చేసుకొని మండల స్థాయి అధికారిని సూపర్వైజర్ గా ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి శాఖకు అవసరమైన జూమ్ లైసెన్స్ కొనుగోలు చేయాలని, వాటికి సంబంధించి ప్రతిపాదనలను అందజేయాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు నిరంతరము జూమ్ సమావేశాలను ఏర్పాటు చేస్తూ వారి పరిధిలోని మండల, గ్రామస్థాయి అధికారులకు సూచనలు సలహాలు అందజేస్తూ, వారి పనితనాన్ని మెరుగుపరిచే దిశగా పనిచేయాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు గ్రామ పంచాయతీ స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పని వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేస్తూ డాష్ బోర్డులో ఉంచాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను కారణంగా వీచే గాలులకు ఏపీఎస్పీడీసీఎల్ కు సంబంధించిన విద్యుత్ స్తంభాలు పడిపోయిన వెంటనే వాటిని పునరుద్ధరించాలని వాటి వివరాలు ఎప్పటికప్పుడు డాష్ బోర్డులో నిక్షిప్తం చేయాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను కారణంగా పంట నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో 10 శాతం కూడా వరి కోత అవలేదని, వరి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మండల స్థాయిలో ఒక టీం ఏర్పాటు చేసుకొని అన్ని శాఖల అధికారులతో ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి మండలంలో వాగులు, కాలువలు సంబంధించి మ్యాప్ తయారు చేయాలన్నారు. అధికారులు వారి పనులను సూక్ష్మ పరిశీలనలో చేయాలన్నారు. అధికారులు వారి శాఖకు సంబంధించి పనులను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కార మార్గాలు చూడాలని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధికి కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసినప్పుడు ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని ఆయన అన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఆ పనితనం కనపడాలన్నారు. ఒక చక్కని జిల్లా ఏర్పాటుకు అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులందరూ వారి కార్యాలయ సిబ్బందిని పని చేయించడంలో మీ సమర్థతను చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులను మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారులుగా 26 జిల్లాలకు 686 మందిని నియమించినట్లు ఆయన తెలిపారు. మండల జీఎస్టీపీఎస్ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిన వాటిలో బాపట్ల జిల్లా మొదటి జిల్లా అని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు అధికారులకు ఇచ్చిన సూచన మేరకు పనులు పూర్తి చేసి ఉండాలని, సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నా

# దిత్వా తూఫాన్ ప్రభావంతో అకాల వర్షాలు కారణంగా ధాన్యాన్ని అరబెట్టేందుకు రైతులు

## స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు అంటూ వాపోతున్న రైతులు...

పెన్ పవర్ చల్లపల్లి డిసెంబర్ 01ఈరోజు కోడూరు మండలంలో పర్యటించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, అకాల వర్షాల కారణంగా ధాన్యాన్ని అరబెట్టుందుకు రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకొని, ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు గారు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం వ్యాప్తంగా ధాన్యపు రాశులను ఇలా వర్షంగా కారణంగా అరబెట్టకుంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే ధాన్యం త్వరగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలు ఉండేవని, కానీ ఇప్పుడు చాలా తక్కువ ధరకే ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని, తేమ శాతం ఉందని చెప్తూ ఆ ధరలో కూడా కోత పెడుతుందని, ప్రభుత్వం పైకి ఒకటి చెప్తుందని, కానీ రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో అది అమలు చేయడం లేదని, త్వరగా తిన కొనుగోలు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నామని అన్నారు..ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మోషిన్ ద్వారా వరి కోత కోసి ధాన్యాన్ని మూడు నాలుగు రోజులు అవుతుందని, ధాన్యాన్ని అరబెట్టడానికి వర్షం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తేమ 17% ఉంటే 1770 రూపాయలకు 30% ఉంటే 1560 రూపాయలు కొంటున్నామని, స్థానిక ఎమ్మెల్యే కుమారుడు వచ్చి చెప్పి వెళ్ళాడని, కానీ ఇంత వరకు ఎవరు కొనడానికి రాలేదని, అసలు పట్టించుకోవడం లేదని, ఇలానే కొనసాగితే ఇంకా రెండు, మూడు రోజుల్లో ధాన్యం ఆవిరి వచ్చి పడైపోతుందని, దయచేసి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పిటిసి యాదవరెడ్డి సత్యనారాయణ,కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు, ఉల్లిపాలెం ససర్పంచ్ వెర్రి శీను, ఎంపీటీసీ బడే గంగాధర్, మాజీ పిఏసియస్ అధ్యక్షులు కటకం కుటుంబరావు, మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్ కొక్కిలిగడ్డ శ్రీమన్నారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకురాతి తాతయ్య, సనక రాము, కోట పద్మాలు, కోడూరు ఉప సర్పంచ్ ఇంకొల్లు మురళీకృష్ణ, కోట మల్లి, విశ్వనాధుని సత్యనారాయణ కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు...



## సాంఘిక సంక్షేమ హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలి



పెన్ పవర్, గుంటూరు, డిసంబర్, 01:సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో గుంటూరు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారి కి వంటి పత్రం అందజేశారు. గుంటూరు జిల్లాలో మొత్తం 74 సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని అందులో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది అని, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ కు తెలియజేశారు. తర్వాత మీడియా సమావేశంలో తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు మెరుగుపరచాలని విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా సిబ్బంది కొరత కూడా పరిష్కరించాలని అన్నారు. గుంటూరు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డి. దారా అంబేద్కర్ మాట్లాడుతూ రుచికరమైన భోజనం ఏర్పాటు చేయాలి, అలాగే హాస్టల్స్ అన్నిటిని అనుసంధానం చేసే లాగా ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్, ప్రధాన కార్యదర్శి మహా లక్ష్మయ్య, అబ్దుల్ ఖుర్దస్, ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు దత్త ప్రసాద్ కటారి, నాగలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చాయ్ విత్ జనసైనిక్స్....



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 01.గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 5 వ డివిజన్ అధ్యక్షులు పాటిబండ్ల సలామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ,రాష్ట్ర కార్యదర్శి మార్కండేయ బాబు పాల్గొన్నారకార్యక్రమంతో మొదట స్థానిక రామిరెడ్డి తోట 1,2,3 లైన్లో పర్యటించారు. స్థానికంగా అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య గురించి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం ను క్లీన్ చేయించారు. అదేవిధంగా డ్రైనేజ్ లో ప్లాస్టిక్ బాటిల్స్ మరియు వ్యర్థాలను డ్రైనేజ్ లో వేయవద్దని స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారుఅనంతరం డివిజన్ కమిటీ నాయకులతో మరియు స్థానిక ప్రజలతో మాట్లాడారు. క్షేత్రస్థాయితో పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని వారికి దిశా నిర్దేశించారుఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్ , గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు ,నక్కల వంశీం, 13వ డివిజన్ కార్పొరేటర్ సంకురి శ్రీనివాస్ , 56వ డివిజన్ కార్పొరేటర్ అయిశెట్టి శ్రీనివాస్ , గుంటూరు నగర ఉపాధ్యక్షులు కొందూర్ కిషోర్ కుమార్ , శ్రీ చింత రేణుక రాజు , పులిగడ్డ గోపి,నగర సీనియర్ నాయకులు మేకల రవీంద్ర బాబు ,మరియు వివిధ డివిజన్ అధ్యక్షులు మధు లాల్,పులిగడ్డ నాగేశ్వరరావు,జడ సురేష్,దుర్గా రావు,మహంకాళి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మండల జీ ఎస్ డబ్ల్యూ అధికారిగా మల్లికార్జునరావు.



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 1:భట్టిప్రోలు మండల జి ఎస్ డబ్ల్యూ అధికారిగా మల్లికార్జునరావు నియమితులయ్యారు. ప్రభుత్వం నూతనంగా ఈ పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ తెలిపారు.నూతనంగా నియమించబడిన జివిస్డబ్ల్యు అధికారి మండల పరిధిలోని సచివాలయాల అధికారులచే సర్వే చేయించడం తదితర కార్యక్రమాలను ఆయన చేపడతారని ఆమె తెలిపారు. మల్లికార్జునరావు చెరుకుపల్లి మండలం నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు.ఈ మేరకు మల్లికార్జున రావు బదిలీ ఉత్తర్వుల పత్రాన్ని ఎంపీడీవో వెంకటరమణకు స్వయంగా అందించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## నరసరావుపేటలో వరవకట్ట ప్రాంతంలో అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణచివేశమన్న ఎమ్మెల్యే

## పెన్షన్ల పెంపుపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కీలక వ్యాఖ్యలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 1: నరసరావుపేట పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. బాధ్యతతో పాటు సేవాభావంతో ప్రజల గృహాలను సందర్శించిన ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అరవిందబాబు గత వైఎస్ఆర్‌సీపీ పాలనలో నరసరావుపేట వరవకట్ట ప్రాంతంలో నెలకొన్న అసాంఘిక వాతావరణాన్ని తీవ్రంగా విమర్శించారు. రౌడీశక్తులు, కిరాయి గుంపులు అక్కడ ఆధిపత్యం చెలాయించేవారని, ఎక్కడి కొంతమందితో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హత్యా రాజకీయాలకు పాల్పడ్డారని అయన ఆరోపించారు. చిన్నపరెడ్డి, బీజేపీ నాయకుడు రామకృష్ణ, ముస్లిం నాయకుడు ఇబ్రహీంలపై జరిగిన దాడులు, అక్రమ కేసులు అప్పటి పాలనలో ప్రజలు ఎదుర్కొన్న భయానకతకు నిదర్శనమని అయన పేర్కొన్నారు. అయితే ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వరవకట్ట ప్రాంతం పూర్తిగా మారిపోయిందని, కిరాయి గుండాలురౌడీలపై కఠిన చర్యలు తీసుకుని పట్టణంలో ప్రశాంత వాతావరణాన్ని పునరుద్ధరించామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పుడు మహిళలు, వృద్ధులు, చిన్నారులు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి ఇక్కడ ఉన్నదని చెప్పారు. పెన్షన్ల పెంపుదలపై మాట్లాడుతూ ఆయన తెలిపారురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో సుమారు 17 నెలలుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గణనీయంగా పెంచి అర్హుల గృహాల వద్దకే అందిస్తున్నామన్నారు. సామాజిక భద్రత పెన్షన్లు రూ.3,000 నుండి రూ.4,000కు, దివ్యాంగుల పెన్షన్ రూ.6,000కు, పూర్తి వైకల్యానికి గురైన వారికి రూ.15,000కు పెంచామన్నారు. కిడ్నీ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10,000 అందిస్తున్నామన్నారు. ఇది మంచి పాలనకు ప్రతీక అని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలతో వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గాయని లబ్ధిదారులు కార్యక్రమంలో అయన తెలిపారు. ఇంటి వద్దకే పెన్షన్లు అందజేయడం ఎంతో ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులతో పాటు ఎంఐఎం నాయకులు కూడా పాల్గొన్నా



## విజయ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు అభినందనీయం.




పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 1:బాపట్ల పట్టణంలోని బేతనీ కాలనీ లో ఆదివారం విజయ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలో ప్రజలు మరియు గంగపుత్ర కాలనీవాసులు అక్కడే ఉన్న జగనన్న కాలనీవాసులు సుమారు 300 మంది పైగా ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు . పాల్గొన్న ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ కుమార్. మాట్లాడుతూ వైద్యం పేరుతో పట్టిపీడిస్తున్న రోజుల్లో సంపాదనే ధ్యేయంగా కాకుండా మానవత్వం కోణంలో ఆలోచించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్న రు. ఉచిత వైద్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారికి మెరుగైన వైద్య అందించాలని ధ్యేయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాలపర్తి వినోద్ కుమార్, పాలపర్తి అని మేరీ ప్రశాంతి, పాలపర్తి మీనా మరియు కాలనీ పెద్దలు యూత్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహ్మా విద్యాశ్రమంలోఘనంగా గీతా జయంతి.



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 1:మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండల బ్రహ్మ విద్యాశ్రమంలో ఆశ్రమ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజైన సోమవారం5163 వ గీతా జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ఆశ్రమ అధ్యక్షురాలు అరుణకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పవిత్ర దినము మార్గశిర మాసం శుక్లపక్ష ఏకాదశి నాడు గీతా జయంతి. గీతా జయంతి ని భగవద్గీత పుట్టినరోజుగా జరుపుకుంటారు. ఈ ఏకాదశిని మోక్షద ఏకాదశి అంటారు. మహావిష్ణువుకి అత్యంత ప్రీతికరమైన రోజు. శ్రీమహావిష్ణువుని అర్చించిన, పారాయణ చేసిన కృష్ణం వందే జగద్గురు అని పాదాలను ఆశ్రయించిన పాపాల నుంచి,జనన మరణ చక్రము నుండి విముక్తి కలిగించి మోక్షాన్నిస్తుందనీ అరుణ కుమారి పేర్కొన్నారు. తులత సాధన మండల భగవద్గీత పారాయణ గీతా కర్పూర యజ్ఞం ను భక్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోట యశోదదేవి,దేవసేన ఆండాళ్,సునీత, భార్గవి,హేమలత, రాజరాజేశ్వరి,జ్యోతి, శ్రీహరి,జవ్వాజి హేమ శంకర్రావు,చుండూరు బాబు,పలువురు భక్తులు పాల్గొన్నారు.

## చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా బాలాజీ



పెన్ పవర్ చల్లపల్లి డిసెంబర్ 01:చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా ఎం బాలాజీ సోమవారం ఉదయం బాధ్యతలను చేపట్టారు మచిలీపట్నం డిపిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన బాలాజీ పదోన్నతి పై చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా నియమితులయ్యారు ఆయన సోమవారం చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలను చేపట్టగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు

# సంక్షేమ పింఛన్ల అమలులో దేశంలోనే ఏపీ తొలి స్థానం

**- విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్**

**కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పెన్షన్లకు రూ.34 వేల కోట్లు ఖర్చు**

**గత ప్రభుత్వంలో ఒక్క స్పౌజ్ పెన్షన్ కూడా ఇవ్వలేదు**

**కూటమి ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను రాయితీతో అందిస్తోంది**

పెన్ పవర్, డిసెంబర్ 1,అద్దంకి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే 34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గం లోని అద్దంకి మండలం, మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఏలేశ్వరపాలెంలో సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంక్షేమ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అన్నీ అందుతున్నాయా, సచివాలయ సిబ్బంది సరిగా ఇస్తున్నారా అంటూ ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు లక్ష ఎనిమిది వేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు.

సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సుమారు 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఒక రైతుకు సబ్సిడీపై ట్రాక్టర్ ను ఈ సందర్భంగా అందజేశారు. అన్నదాతకు ఉపయుక్తంగా ఉండాలని 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే 100 శాతం సబ్సిడీతో కొన్ని వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి కూడా రైతులకు డబ్బులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపితే, కూటమి ప్రభుత్వం



ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వ విద్యాలయాల్లోనే మరింత మెరుగైన విద్య

అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు సోమవారం మంత్రి గొట్టిపాటి సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో ఆర్థిక సహాయం చేసిన స్నేడకాప్, అసిస్ట్ సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అసిస్ట్ సేవా సంస్థ అద్దంకి నియోజకవర్గం వ్యాప్తంగా సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చినట్లు మంత్రి స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ సందర్భంగా విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి ముచ్చటించారు. ప్రైవేటు విద్యకు ధీటుగా, డిఎస్సీ ద్వారా 16,300 మంది వెల్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయలను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ కష్ట పడి చదవాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీతత్వం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు అందరూ 500 పైగా మార్కులు తెచ్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలలకు రావడం కోసమే, అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,300 మందికి పైగా ఉచితంగా సైకిళ్లను అందించామని మంత్రి తెలిపారు.

మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తామని మంత్రి గొట్టపాటి స్పష్టం చేశారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఆహార నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం మరింత నాణ్యంగా ఉండాలని మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. భోజన నాణ్యతను విద్యార్థుల తల్లిదండ్రులూ పరిశీలించాలని వారికి సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో కూటమి నేతలతో పాటు,అందరు అధికారులు,సైకిళ్ల పంపిణీలో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కళ్లల్లో ఆనందమే కూటమి లక్ష్యం...

**జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..**



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 01,

ప్రజల కళ్ళల్లో అనందాన్ని , వారి జీవితాల్లో నిత్య సంతోషాన్ని నింపటమే కూటమి లక్ష్యమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సోమవారం నగరంలోని పలు డివిజన్లలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ లను కూటమి నేతలు , సచివాలయం సిబ్బందితో కలిసి అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డప్పటి నుంచి కేవలం పింఛన్ ల పంపిణీకే యాభై వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిందన్నారు. గతంలో ఎన్నాడూ లేని విధంగా సంక్షేమ రంగంలో మార్పులు తీసుకొొచ్చి పేదల్ని , వృద్ధుల్ని , ఆసరా లేని వారికి ఆర్థిక అండదండలతో పాటుగా ఆత్మ గౌరవాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. గత వైసీపీ విధ్వంశం నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సుపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దేదీప్యమానంగా వెలుగొందుతుందని ఆళ్ళ హరి అనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అప్పిశెట్టి రంగ , నాజర్ వలి , నెల్లూరి శ్రీను , హాఫీజ్ , సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల 9 మంది అరెస్టు: రూ.7300/- స్వాధీనం




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 01 :చిలకలూరిపేట: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కావూరి, బొప్పుడి గ్రామాలలో చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ. 7,300 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారుచిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి కావూరి గ్రామ పరిధిలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోత ముక్క పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి ?4,500/- నగదును స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.అదేవిధంగా, బొప్పుడి గ్రామ పరిధిలో కూడా పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడ కొత్త ముక్క పేకాట ఆడుతున్న మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి ?2,800/- రూపాయలను స్వాధీన పరచుకొని, వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 1: పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారి ఎస్పీ బి.కృష్ణా రావు ఐపిఎస్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి వివాదాలు, మోసపూరిత చర్యలు వంటి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 94 ఫిర్యాదులు అందాయన్నారు. ప్రజలు నేరుగా పోలీసు పరిపాలనకు వచ్చి తమ సమస్యలను వివరించారు.ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని, వీటిని త్వరితగతిన పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టాలని జిల్లా పోలీసు అధికారి సూచించారు. కార్యక్రమంలో అందిన ముఖ్య ఫిర్యాదులు. గురజాల ప్రాంతానికి చెందిన ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదులో తన కుమార్తెకు ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి, ఆరు సంవత్సరాల క్రితం ఐదు లక్షల రూపాయలు తీసుకున్న వ్యక్తి ఇప్పటి వరకు ఉద్యోగం కల్పించకపోగా, డబ్బులు అడగగా బెదిరింపులకు దిగుతున్నాడని వివరించారు. ఇద్దరు వ్యక్తులు మధ్యవర్తులుగా ఉన్నట్లు కూడా తెలిపారు. రొంపిచర్ల మండలం గోగులపాడు ప్రాంతానికి చెందిన మరో ఫిర్యాదిలో తూబాడు గ్రామానికి చెందిన ఒక దంపతులు ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి దఫాల వారీగా మొత్తం యాభై లక్షల రూపాయలు తీసుకున్నారని, మరో వ్యక్తి కూడా నాలుగు లక్షలు మోసం చేశారని, డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు దిగుతున్నారని పేర్కొన్నారన్నారు. నరసరావుపేటకు చెందిన ఒక మహిళ ఫిర్యాదులోతన భర్త మిలిటరీ విధుల్లో ఉండగా మరణించిన తరువాత పొందాల్సిన సాయాలు తన అత్తమామలు మరియు బంధువులు మోసపూరితంగా లాక్కున్నారని, తన బ్యాంకు ఖాతా నుండి ఐదు లక్షలు తీసుకున్నారని, ఇంటికి రానివ్వకుండా బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. మాచర్ల పట్టణానికి చెందిన యువతి ఇచ్చిన ఫిర్యాదులో తనను ప్రేమ పేరుతో మోసగించి పెళ్లి చేస్తానని చెప్పి హైదరాబాద్కు తీసుకెళ్లి



శారీరకంగా వాడుకుని ఇప్పుడు పెళ్లి చేసుకోనని బెదిరిస్తున్నాడని వివరించారు. వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామానికి చెందిన 76 ఏళ్ల వృద్ధ మహిళ ఫిర్యాదులో తనను చూడాలని చెప్పి 8 సవర్ల బంగారం తీసుకున్న మనవరాలు కొంతకాలం చూసి, తరువాత మరింత సొమ్ము అడిగి, ఇవ్వనందుకు ఇంటి నుండి వెళ్లగొట్టిందని తెలిపారు. ప్రస్తుతం వృద్ధురాలు తన రెండవ కుమారుని వద్ద ఉంటున్నట్లు పేర్కొన్నారన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు తమ ఫిర్యాదులను రాయడంలో పోలీసు సిబ్బంది పూర్తి సహాయం అందించారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం, పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం వంటి లక్ష్యంతో ఈ వేదికను నిరంతరం కొనసాగిస్తూ ఉంటామని పోలీసు విభాగం తెలిపింది

# అదనపు కట్నం పేరుతో వేధింపులు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 1: నరసరావుపేట మండలం అల్లూరు వారి పాలెం గ్రామానికి చెందిన అసిఫా అనే యువతి, భర్త షబ్బీర్ మరియు అతడి బంధువుల వేధింపులకు గురవుతున్నందుకు న్యాయం చేయాలంటూ సోమవారం పల్నాడు జిల్లా పోలీసు అధికారి వద్ద ఫిర్యాదు చేసింది. అసిఫా వివరాల ప్రకారం ఐదు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో షబ్బీర్తో వివాహం జరిగింది. ఒక పాపకు జన్మనిచ్చింది. అయితే పెళ్లికి ముందే వేరే యువతితో అనైతిక సంబంధం పెట్టుకున్న షబ్బీర్, మద్యానికి బానిసై, అదనపు కట్నం పేరుతో అసిఫాను వేధిస్తున్నాడు. 10 సవర్ల బంగారం, రూ. 5 లక్షలు, ఇంకా ఆమె తల్లి తండ్రులు కూతురు%-%అల్లుడి పేరున రాసిన ఇళ్లను కూడా తీసుకున్నప్పటికీ వేధింపులు ఆగలేదని ఆమె పేర్కొంది. వేధింపులకు గురై నరసరావుపేట రూరల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా 498 కింద కేసు నమోదు చేసి కౌన్సిలింగ్కు పంపినట్లు తెలిపారు. కౌన్సిలింగ్ సెంటర్లోనే భర్త షబ్బీర్ అసిఫాపై దాడి చేసి మూడు సార్లు తలాక్ చెప్పాను, నీకు నాకు సంబంధం లేదు అని చెబుతూ బెదిరించినట్లు అసిఫా తెలిపింది. పైగా షబ్బీర్ మామ షరీఫ్ కేసు వెనక్కు తీసుకోకపోతే నిన్ను, నీ పాపను చంపేస్తాం అని బెదిరించిన



విషయాన్ని వెల్లడించింది. రూరల్ %-% టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరస్పరం పరిధి కారణాలు చెబుతూ ఫిర్యాదును నమోదు చేయడంలో ఆలస్యం చేసినందున, అసిఫా ప్రజా సంఘాలనాయకులతో కలిసి జిల్లా పోలీసు అధికారిని కలిసి న్యాయం కోరింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డా. గోదా జాన్ పాల్: భర్త, అత్తమామలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుదాల బాబురావు: అసిఫాకు పూర్తి ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మౌలాలి: మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. అసిఫాకు న్యాయం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు

## పెన్షనర్లకు ఉదయం 6 గంటల నుండే వారి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 01.పెన్షన్ వారికి భరోసా కల్పిస్తున్నందున వారికి 1వ తేదీనే నూరు శాతం పంపిణీకి వార్డ్ సచివాలయాల వారీగా కార్యాచరణ మేరకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక కొండావారి వీధి, మాచిరాజు వారి వీధి ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీలో కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా పెన్షనర్ల ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. నగరంలోని 206 వార్డ్ సచివాలయాల పరిధిలో వృధ్యాప్య, వితంతు, వికాలాంగులు, ఒంటరి మహిళా వంటి 27 కేటగిరిలు వారీగా ఉన్న 57,762 మంది



పెన్షనర్లకు రూ.25,12,59,500లను వారి ఇంటి వద్దనే 1632 మంది వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ ల పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణకు 57 మంది నోడల్ అధికారులను నియమించి, ప్రతి గంటకు రిపోర్ట్ తీసుకొని, పించన్ల పంపిణీ వేగవంతంకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## ప్రజల కళ్లల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:- ఎమ్మెల్యే జూలకంటి



పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 1:ఃప్రజల కళ్ళల్లో ఆనందం అన్ని ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో దశాబ్దాల కాలంలో మరుగున పడిన ఎస్ పేట రోడ్డుకు మోక్షం కల్పిస్తూ రూ 70 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నందు రూ. 56.79 నిధులతో నూతనంగా నిర్మించిన ఆరు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్ల నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి.., దశాబ్దాలుగా నోచుకోని పలు అభివృద్ధి పనులను పట్టాలెక్కిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం తీసుకొచ్చేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఇదే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పావని చంద్రిక నిదర్శనం అన్నారు

# ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానన్న మాట నిలబెట్టుకున్న ప్రజానాయకుడు చంద్రబాబు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 01 :చిలకలూరిపేట : సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రూ.55 వేలకోట్ల సాయం పేదలకు అందించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రికార్డు సృష్టించాడని, పేదల పక్షపాత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంటుందో దేశానికి చూపించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సేవలో భాగంగా సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 30, 31 వార్డులతో పాటు చిలకలూరిపేట మండలం రాజాపేట, నాదెండ్ల మండలం మల్లయ్యపాలెం, యడ్లపాడు మండలం కారుచోల గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాటి.. తొలుత అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజాపేట గ్రామంలో రూ.9.80 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణపనులకు, కారుచోల గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత పేదల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. లబ్ధిదారులకు పింఛన్లు అందించి ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత పింఛన్ల అందించిన అనంతరం పట్టణంలో మీడియాతో మాట్లాడారు.మేనిఫెస్టో అమల్లో చంద్రబాబు కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారుపేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేస్తున్నారని, విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా ఆకర్షించిన రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో కలిగే ప్రయోజనాల్ని ప్రజలకు అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా అండగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని, మేనిఫెస్టో హామీల అమల్లో కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలుంటే 67 లక్షల కుటుంబాలకు చంద్రబాబు పింఛన్లు అందిస్తున్నారన్నారు. దేశంలో 28 రాష్ట్రాలుంటే 25 రాష్ట్రాలు రూ.1000 లోపు మాత్రమే పింఛన్లు అందిస్తున్నాయన్నారు.25 రాష్ట్రాల్లో రూ.1000 లోపే సామాజికపింఛన్లు.దేశంలో 25 రాష్ట్రాల్లో మాత్రమే రూ.1000 లోపు మాత్రమే పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే చంద్రబాబు ప్రభుత్వం పేదలకు రూ.4 వేలకు పైబడి పింఛన్ అందిస్తోందన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలకు పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్న ప్రత్తిపాటి.. తమ వద్ద డబ్బులుంటేనే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి.. వివిధ మార్గాల్లో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఈ నెల పంపిణీతో ప్రభుత్వం రూ. 55వేల కోట్లను పింఛన్ల రూపంలో పేదలకు అందించి చరిత్ర సృష్టించిందన్నారు.కమీషన్ రాదనే జగన్ పింఛన్ల చెల్లింపులో పేదలకు అన్యాయం చేశాడుమనసులేని నాయకుడు, పేదలకు మంచి చేయడానికి మనసొప్పని నాయకుడు గనుకే జగన్ పింఛన్ల పంపిణీలో ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాడని ప్రత్తిపాటి చెప్పారు. తనకు కమీషన్ రాదనే రూ.1000 పింఛన్ పంపిణీని రూ.250 చొప్పున పెంచి నాలుగేళ్లు సాగదీశాడన్నారు. పింఛన్ల పంపిణీలో తన జేబు నిండదనే.. జగన్ పేదల సంక్షేమం అమల్లో పూర్తి దుర్బుద్ధి.. దురాలోచనతో వ్యవహరించాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాటకు కట్టుబడితే జగన్ తన హామీల్ని విస్మరించి రాష్ట్రానికి, ప్రజలకు చెప్పలేని ద్రోహ చేశాడన్నారు. జగన్ కు సాధ్యం కాని వాటిని చంద్రబాబు కేవలం 17 నెలల్లోనే చేసి చూపించాడని, అధికారంలోకి రాకముందే జగన్ హయాంలోని 3 నెలలకు కలిపి ఒకేసాని పింఛన్లసొమ్ము పేదలకు అందించి వారి ముఖాల్లో వెలుగులు నింపాడన్నారు. ఒక్కరోజే రూ.15.82 కోట్లు పేదలకు అందించాం.కూటమిప్రభుత్వ అండతో నియోజకవర్గంలోని పేదలు, ముఖ్యంగా పింఛన్ లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వారి ముఖాల్లో ఆ వెలుగులు చూడటం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు రేయిం బవళ్లు రాష్టం..ప్రజల గురించే ఆలోచిస్తున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. సోమవారం ఒక్కరోజే నియోజకవర్గ వ్యాప్తంగా రూ.15.82,27,000లు (రూ.16కోట్లు) పింఛన్ల రూపంలో పేదలకు అందచేశామన్నారు. ముందుగా పట్టణం లో 11,044 మందికి రూ.4.78 కోట్లు, యడ్లపాడు మండలంలో 7,786 మంది లబ్ధిదారులకు రూ.3,34,78,000లు, చిలకలూరిపేట మండలంలో 8,428 మందికి రూ.3,64,14,500లు, నాదెండ్ల మండలంలో 9,367 మంది అర్హులకు రూ.4,05,34,500లు అందించినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కష్టం..కేంద్ర ప్రభుత్వ సహకారంపై ప్రజలు ఆలోచించాలి : తోట రాజా రమేశ్ (జనసేన ఇన్ ఛార్జ్కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్రప్రజలు చిరకాలం ఆదరించాలని, అప్పుడే వారి ఆశలు..ఆకాంక్షలు నెరవేరుతాయని, దేశంలో ఎన్నడూ లేని విధంగా కూటమిప్రభుత్వం పేదలకోసం రూ.50వేల కోట్లకు పైగా పింఛన్ల రూపంలో ఇవ్వడం గర్వించాల్సిన అంశమని నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజా రమేశ్ అన్నారు. మనసున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అమలుచేస్తున్న పథకాలు, రాష్ట్ర అభివృద్ధికోసం పడుతున్న కష్టానికి కేంద్రప్రభుత్వ సహకారాలు ఉండటంపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో గానీ, ప్రజలకు అండగా నిలవడంలో గానీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పనితీరుపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని రమేశ్ తెలిపారకార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు , మద్దినేని సుబ్బారావు, మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, గంజి శ్రీనివాసరావు, పోపూరి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, వార్డు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎంపీడీవోలు, ఎమ్మార్వో లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 38 వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 01 :చిలకలూరిపేట : వృద్ధుల్ని తమ బిడ్డలు, కుటుంబసభ్యులు ప్రేమ, గౌరవంతో చూస్తారనే ప్రభుత్వం వారికి ఠంఛన్ గా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తోందని, వయసు పైబడినవారు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, దూరం వెళ్లి వైద్యసేవలు పొందలేరనే ప్రత్తిపాటి ఫౌండేషన్ పలు రకాల వైద్య శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 28వ వార్డులో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి సోమవారం ప్రారంభించి మాట్లాడారువినికిడి సంబంధిత సమస్యలున్న వారికి 7న ఉచిత వైద్య శిబిరకంటి చూపు సరిగా లేకుంటే ఎన్నో అవస్థలు పడాలని, ఒకరిపై ఆధారపడే వయసులో ఉన్న వృద్ధులు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటారని ప్రత్తిపాటి చెప్పారు. పేదలకు ఉచిత వైద్యసేవలు అందించే సంస్థలకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయన్న ప్రత్తిపాటి.. శంకర కంటి ఆసుపత్రి వారు పేదలకు అందించే వైద్యసేవల్లో కూటమిప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 38వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలపై టీడీపీ శ్రేణులు ప్రజలక విస్తృత అవగాహన కల్పించా లని, వార్డు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు ప్రజల అనారోగ్య సమస్యల్ని గుర్తించి, ఫౌండేషన్ వైద్య శిబిరాలకు వారిని చేర్పాలన్నారు. 7వ తేదీన వినికిడి (చెవిటి, మూగ) సంబంధిత సమస్యలున్న వారికి ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత సమస్య ఉన్నవారికి ఉచితంగా వినికిడి మిషన్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసరావు, ఫౌండేషన్ నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నా

## అమృత ఫర్నిచర్స్ నూతన షోరూమ్ ప్రారంభం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 1: నరసరావుపేట పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ అమృత ఫర్నిచర్స్ నూతన బ్రాంచ్ సోమవారం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసరావుపేటలో నూతన వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం పట్టణ అభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు సంకేతం. అమృత ఫర్నిచర్స్ వంటి ప్రముఖ బ్రాండ్ ఇక్కడ షోరూమ్ ప్రారంభించడం పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశాన్ని కల్పిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో విషాదం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 01 :చిల కలూరిపేట : నియోజకవర్గం లో ఇటీవల జరిగిన ఒక దారు ణ ప్రమాదం 26వ వార్డు ప్రజలను విషాదంలో ముంచె సింది. కూలి పనుల నిమిత్తం చిలకలూరిపేటకు వలస వచ్చిన కన్నంనాయుడు (38) మంగళవారం రాత్రి ప్రమా దంలో దుర్మరణం పాలయ్యారు.వివరాల్లోకి వెళ్తే కన్నం నాయుడు ఊక లోడుతో వెళ్తున్న ఒక లారీపై ఉన్నారు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తాకడంతో, ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కన్నం నాయుడు మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకు పోయింది. ఆయనకు భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోయి ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందిజనసేన యువ నాయ కుల అండఈ విషాద వార్త తెలుసుకున్న నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చిలకలూరిపేట జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఇరువురు తక్షణమే కన్నంనాయుడు కుటుంబ సభ్యు ల వద్దకు చేరుకున్నారు. ఆయన వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటా మని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.'

# నియోజకవర్గాలను దోపిడీ చేసిన దొంగలు కాసు మహేష్, పి ఆర్కే



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 1: పల్నాడు జిల్లాలో గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, అవినీతి గురించి తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గాన్ని దోపిడీ చేసి సంపాదించిన అక్రమ ఆస్తులతో నరసరావుపేటలో కాసు కన్వెన్షన్ హాల్‌ను అక్రమంగా నిర్మించాడని ఆరోపించారు. జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ కాలంలో పల్నాడు జిల్లాలో అరాచకాలు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (పీఆర్‌కే) చేసిన హత్యా రాజకీయాల గురించి తీవ్రంగా విమర్శించారు. జిల్లాలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా పీఆర్‌కే రూ. 2000 కోట్లు, కాసు మహేష్ రెడ్డి రూ.1000 కోట్లు ఆస్తులు సంపాదించుకున్నారు. కాసు మహేష్ రెడ్డి అక్రమ సంపాదనతో నరసరావుపేటలో కాసు కన్వెన్షన్ హాల్ నిర్మించడానికి రెండు తప్పుడు జీవోలను తీసుకొచ్చి అవినీతికి పాల్పడ్డాడు అని ఆయన అన్నారు. తన కుటుంబ సభ్యులను కూడా మోసం చేసి, కాసు కన్వెన్షన్ స్థలం రాఘవమ్మ పేరును తొలగించి జీవో తీసుకొచ్చా రన్నారు. ఆ స్థలంలో ఉన్న డిగ్రీ కాలేజీలో క్రికెట్ అసోసియేషన్ నిధులను ఉపయోగించి క్రీడా ప్రాంగణం నిర్మించి, కోచింగ్ సెంటర్ల పేరుతో డబ్బులు సంపాదిస్తున్నాడు. చెక్కవరపు సుబ్బరామిరెడ్డి కళా వేదికను నిర్మిస్తానని చెప్పి కన్వెన్షన్ హాల్ నిర్మించి మోసం చేశాడన్నారు. మొత్తంగా కాసు మహేష్ రెడ్డి 23.5 ఎకరాలను కబ్జా చేశాడు అని బ్రహ్మారెడ్డి విమర్శించారు. అదేవిధంగా, గురజాల నియోజకవర్గంలోని బ్రాహ్మణపల్లి మెడికల్ కాలేజీ సమీపంలో టీడీపీ కార్యకర్తలు వెంచర్ వేస్తే, వారిని బెదిరించి కోట్లు వసూలు చేశాడని ఎమ్మెల్యే ఆరోపించారు.

# గ్రామ సచివాలయ సర్వీసుల్లో పురోగతి సాధించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, పెన్ పవర్ డిసెంబరు, 01 :-స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు సరైన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్వామిత్వ, పంచాయతీ రాజ్ కార్యకలాపాలు, గ్రామ సచివాలయ సర్వీసులపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో కలిసి ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఈఓఆర్డిలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ ఖాదర్ వలి, జిల్లా సర్వే అధికారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ ప్రక్రియను నాణ్యతతో సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు దృష్టి సారించి జిల్లాను ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ అప్ గవర్నెన్స్ ఇంటింటి క్యాంపెయిన్ ఇంకా 3.55 లక్షలు పెండింగ్ ఉన్నాయని వాటిని శుక్రవారం నాటికి పూర్తి చేయాలన్నారు. కౌశలంకు సంబంధించి ఇంకా 2957 పెండింగ్ లో ఉన్నాయని అందులో ఎక్కువ శాతం ఆళ్లగడ్డ, కొత్తపల్లి, మహానంది మండలాల్లో ఉన్నాయని వాటిని త్వరితగతిన బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా చనిపోయిన, వలసలు వెళ్లిన వివరాలు ఉండకుండా చూడాలన్నారు. వాహన్ డేటాకు సంబంధించి ఆధార్ లింకేజ్ పూర్తి చేయాలి, చిల్డ్రన్ విత్అవుట్ ఆధార్ కు సంబంధించి మహిళా కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది ద్వారా పూర్తి చేయించాలన్నారు. మ్యాన్డేటరీ బయోమెట్రిక కు సంబంధించి వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లాగిన్ లో పెండింగ్ ఉన్నవి బయోమెట్రిక్ ద్వారా అప్డేట్ చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు శాతం మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. రీవెరిఫికేషన్ ద్వారా పెన్షన్ అందించే ఫోటోలు అప్లోడ్ చేయడం ద్వారా పబ్లిక్ పర్సెప్షన్ లో మంచి స్థానంలో ఉండే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో ట్యాంకు క్లీనింగ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారుజాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ స్వామిత్వాకు సంబంధించి వెక్టరైజేషన్ పూర్తి అయిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి 9(2) నోటీసులు అందజేయాలన్నారు. అందులో బనగానపల్లె, గడివేముల, కొలిమిగుండ్ల, నంద్యాల మండలాల్లో పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓలు జాయింట్ కలెక్టర్ ఆదేశించారుల



# సంక్షేమానికి నోచుకోనిసంచారజాతులు

డా. యం. సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక

గుత్తి పెన్ పవర్ డిసెంబర్ 1 :దేశంలో ఎత్తైన ఆకాశాన్ని తాకే ఎత్తైన విగ్రహాలు నెలకొల్పడానికి అడవులను ఛిద్రం చేసి, పర్యావరణాన్ని భ్రష్టు పట్టించి వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, ఈ దేశ మూలవాసులైన వారి సంక్షేమం పూర్తిగా తుంగలో తొక్కింది. భారతదేశంలో దేశీయ భాషలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయి. సరైన నోటిఫైడ్ డీనోటిఫైడ్ కమ్యూనిటీల భాషలపై పరిశోధన ఇంకా నిర్వహించబడలేదు. అనేక దేశాల్లో రక్షణ కోసం అనేక నమూనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వర్గాలకు చెందిన భాషలు. భారతదేశం భాషాపరంగా ప్రసిద్ధి చెందింది సాంస్కృతిక వైవిధ్యం. అయితే అధికారిక గణాంకాలు లేవు. ఇప్పటివరకు ఎస్టీ / ఎస్ఎస్టీ / డిఎస్టీ కమ్యూనిటీల భాష మాట్లాడేవారికి సంబంధించినది. కొన్ని అంచనాల ప్రకారం ఎస్టీ / ఎస్ఎస్టీ కి చెందిన 198 సంఘాలు ఉన్నాయి. డిఎస్టీ కమ్యూనిటీలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వాటిపై విస్తరించాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 59 సెక్షన్లు ఉన్నాయి, వారి స్వంత మాండలికాలతో ఎస్టీ / ఎస్ఎస్టీ / డిఎస్టీ సంఘాలు. ప్రతి సంఘం ఉంది విస్తారమైన జ్ఞానం, వారి ఔషధ అభ్యాసం, పర్యావరణ జ్ఞానం, వాతావరణ నమూనాలు, ఆధ్యాత్మిక వైఖరులు, కళాత్మక మరియు పౌరాణిక కథలు. వీరి కళలు ఇంతకు ముందు జంగం కథలుగా ఈనాడు, బుర్రకథ గా పిలువబడుతుంది. ఒకనాడు మత ప్రబోధానికి, దేశభక్తికి ప్రతిబింబంగా నిలబడిన జంగం కథా కళారూపం రాను రాను యాచనకు, ఉదర పోషణ కూ ఉపయోగపడి తిరిగి ఈ నాడు దేశభక్తిని ప్రబోధిస్తూ, ప్రజా సమస్యలను చిత్రిస్తున్నది. జంగం కథలు చెప్పే వారిని బుడిగె జంగాలని పిలుస్తారు. బుడికెను కంచుతో గానీ ఇత్తడితో గానీ తయారు చేస్తారు. గుమ్మెట కు ఒక వైపు బెత్తపు చత్రాన్ని బిగించి, తోలుతో మూస్తారు. రెండవ పక్కన కూజామూతిలాగా, అనాచ్ఛాతీతంగా వుంటుంది. కథకునికి ఇరు ప్రక్కల వున్న వంత గాళ్ళు ఒక్కొక్కరూ తమ గుమ్మెటను చంకకు తగిలించుకుంటారు. కుడి చేతి వ్రేళ్ళతో, చర్మము పైన వాయిస్తూ రెండో ప్రక్క మూస్తూ గుంభనగా శబ్దాన్ని తెప్పిస్తారు. కథ చెప్పే బుడిగె జంగం నిలువుటంగీ తొడిగి, తలపాగా చుట్టి, కాళ్ళకు గజ్జెలు, మువ్వలు కట్టుకుని, భుజం మీద తంబురాను ధరించి, చేతి వేలికి అందెలు తొడిగి, వాటిని తంబురాకు తట్టుతూ రెండవ చేతితో తంబురా తీగను మీటుతూ కథను ప్రారంభిస్తారు. కథకునికి వంతలుగా వున్న వారు గుమ్మెటలు ధరించి కథకునికి వంత పాడుతూ, పాట వరుస ననుసరించి గుమ్మెటలను వాయిస్తూ మధ్య మధ్య హాస్యగాడు చలోక్తులతో హాస్యాన్ని కుమ్మరిస్తూ, ప్రేక్షకుల్ని నవ్విస్తూ వారి మెప్పు పొందుతాడు.ఆంధ్రప్రదేశ్లోని షెడ్యూల్డ్ తెగలు, సంచార డీనోటిఫైడ్ తెగలు ప్రధానమైనవి వారు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి. జటాపు, కొండ దొర, మూక దొర, మన్నె దొర, సవర, గదబ, చెంచు, కోయ, గొంది ఆంధ్రప్రదేశ్లోని



ప్రధాన ఆదిమ గిరిజన సమూహాలు ఉన్నాయి. దాసరి, ఎరుకల, యానాది, సుగాలి, కొరవ, కొరచ, క్షైదై నక్కలా ఆంధ్రప్రదేశ్లోని కొన్ని డినోటిఫైడ్ తెగలు. ఇంకా, వడ్డెర, పాముల, నిర్షికారి, బుడబుక్కల, మందుల, పూసల, గంగి, రెడ్డుల, బోయ, దొమ్మర, జోగి సంచార పాక్షిక సంచార తెగలలో కొన్ని. సాంప్రదాయ అంటరానితనం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా అత్యంత సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురికావడం ప్రధాన అర్హత కలిగిన షెడ్యూల్ కులాల్లో ఇంకా అణగారిన, ఏమాత్రం గుర్తింపు లేని జంగమ దేవర, దక్కలి, కిన్నెర జోగులు, బేడ బుడగ జంగాల కులాలు నేడు కనుమరుగై పోతున్నాయి. జంగమోళ్లు వీరిని జంగం దేవర అని కూడ అంటారు. వీరు శివ భక్తులు. నొసటన వీభూతి ధరించి చేతిలో పెద్ద గంట పట్టుకొని వాయిస్తూ సంక్రాంతి ససందర్భంగా ఆ నెల అంతా తెల్ల వారు జామున వీదుల్లో తిరుగుతు శివ కీర్తనలు చేస్తూ, ఆ రోజు తిథి, వార, నక్షత్ర పలాలను తెలిపి తెల్లవారాక ప్రతి ఇంటికి వచ్చి సంభావన తీసుకునే వారు. అప్పటికే వీరు అంతిమ దిశలో వుండే వారు. వీరు అంతరించి చాల కాలమే అయింది. జంగం వారి జనాభా అతి తక్కువ. ముఖ్యంగా వీరు శివ భక్తులు. వీర భద్రుని ఆలయాల్లో పూజారులు వీరే వుంటారు. గతంలో వీరు కొన్ని పల్లెలను తమలో తమకు కేటాయించుకొని ఆ పల్లెల్లో కార్తీక మాస నెలంతా తెల్లవారు జామున తిరిగుతూ గంట వాయిస్తూ, శివనామ స్తుతి చేస్తూ తిథి, వార, నక్షత్రాలను చెప్పి, తెల్లవారి ప్రతి ఇంటి ఆసామి వద్ద సంబావన పొందుతారు. ఇలా తిరిగే వారిని జంగం దేవర అని అంటారు. వీరు శుభాశుభాలు చెప్పుతారు. వీరికి సమాజంలో బ్రాహ్మణుల తరువాత గౌరవ స్థానం వీరిదే. వీరి వేష ధారణ కూడ గౌరవ ప్రదంగా వుంటుంది. కాషాయ వస్త్రాలు ధరించి, తలపాగా కట్టి, భుజాన కావడి లేదా జోలే, ఒక చేతిలో గంట, రెండో చేతిలో శంఖం ఉంటుంది. శివ స్తుతి చేస్తూ గంట వాయిస్తూ, మధ్య మధ్యలో శంఖాన్ని పూర్తిస్తారు. వీరిని పల్లె ప్రజలు శుభప్రదంగా భావించేవారు. వీరు కుల వృత్తి ఏనాడో మంటగలిసింది. ఎక్కడో కొందరు మిగిలిన వారు తమ పూర్వీకులు నేర్పిన విద్య భిక్షాటనకు ఉపయోగించుకుని జీవనం సాగిస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల జాబితాలో 9వ కులం బేడ బుడగ జంగం. బుడిగ, బేడ ఇలా రెండు రకాలుగా పిలువబడతారు.వీరు బుర్ర కథలు చెబుతారు. పగటివేషాలు . భిక్షాటన ఇవన్నీ వీరి కుల వృత్తులు. వీరికి సొంత భాష ఉంది.అనంతపురం జిల్లా కల్లూరు లో అంతరించిపోతున్న కులాల జాబితాలో కిన్నెర జోగులు కులం ఒకటి. వీరు ఈ ప్రాంతానికి సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రిందట స్థిరపడ్డారు. ఈ కిన్నెర అనేది దక్కలి, చెంచుల లాగ సంచార జాతుల చెందిన తీగ వాయిద్యం. కిన్నెర సంగీతంలో గాత్రం, సంగీతం ప్రాధాన్యత కలిగి ఉంటుంది. 12 వ శతాబ్దంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దక్కలి కులస్తులు కిన్నెర వాయిద్యాన్ని వాయిస్తూ వస్తున్నారు. మాదిగ కులానికి ఉపకులం దక్కలి కులం. భిక్షాటన వీరి కుల వృత్తి. చారిత్రిక సంఘటనలు, జాంబ పురాణం, స్థానిక నాయకుల జీవితాలను కొంత కిన్నెర వాయిద్యంతో చెప్పటం జరుగుతూ వస్తుంది. వీరిని అంటరానివారిగా ఉండే వారు. దక్కలి కి కిన్నెర జోగులు కు కొంత సారూప్యత ఉన్నా , ఆచార వ్యవహారాలలో తేడాలున్నాయి. వీరి భాష మరాఠీ మరాఠీ లో పర్ధాని ఉపకులం. ఇది అస్తిత్వ కులం కాదు. కిన్నెర సంగీత వాయిద్యంలో 11 మెట్లు ఉంటాయి, మూడు సొరకాయ బురలు ఉంటాయి. బళ్లారి దగ్గర కురగోడు వీరి ప్రధాన స్థావరం. వీరి మాతృ భాష మరాఠి, వారి కథ వస్తువు పాండవ వంశస్థులు. ఇప్పుడు మూడు భాషలు మిళితమై కొంత మరాఠీ కన్నడ తెలుగు కలసి ఉంటుంది. ఒకప్పుడు గోండులకు కిన్నెర వాయిద్యం సంగీతం తర్ఫీదు ఇచ్చారు. ప్రజలలో వినోదాన్ని విజ్ఞానాన్ని పెంచి శ్రమ జీవితం, సంఘ జీవితాన్ని పెంపొందించే వారు. వీరి భాషకు లిపి లేదు. కాలం మారుతున్న కొద్దీ కులం అంతరించి పోతున్నది. వీరి పేర్లు ఎక్కువగా భీమన్న, అర్జునుడు, రామాంజనేయులు సాధారణం. పెరుగుతున్న సాంకేతిక తో పోటీ పడలేక తమ కులం తరుగుతున్నది అని వాపోతున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వం పౌర సమాజం తమ కళను పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయ కూలీలు కార్మికులు, తాపీ మేస్త్రి గా రూపాంతరం చెందారు. ఉన్న కొద్ది మంది కళ్యాణదుర్గం దగ్గర ఉన్న ఎనుముల దొడ్డి పీర్ల పండుగ, జాతర్లకు కలుస్తుంటారు

# రైతన్న మీకోసం కార్యక్రమాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానం.:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు,పెన్ పవర్ డిసెంబర్ 01:- వారం రోజులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు..సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి రైతన్న మీకోసం, పారిశుధ్యం, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి రైతులకు పంచ సూత్రాలను వివరించి సంబంధిత ఫోటోలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడంలో ఎక్కువ మంది రైతులకు వివరించడంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.. ఈ నెల 2, 3 వ తేదీలలో రైతన్న మీకోసం కి సంబంధించిన వర్క్ షాప్ రైతు సేవా కేంద్రాలలో బాగా నిర్వహించాలన్నారు.. అదే విధంగా 3 నెలల తర్వాత డ్రిప్ ఇరిగేషన్ ఏరియా ఎంత పెరిగింది?? క్రాప్ డైవర్సిఫికేషన్ ఎంత శాతం పెరిగింది?? నాచురల్ ఫార్మింగ్ ఎంత శాతం పెరిగింది?? అనే వివరాలను నివేదిక రూపంలో ఇవ్వాలన్నారు.. అదే విధంగా ఎఫ్ పి ఓ ల సంఖ్యను పెంచాలని, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ కింద యూనిట్లను పెంచాలని, హార్టికల్చర్ ఏరియా విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు..డిసెంబర్ 5 వ తేదీ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 సమావేశం ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు... ప్రజా ప్రతినిధులను, తల్లి తండ్రులను, పూర్వ విద్యార్థులను, సామాజిక కార్యకర్తలను, దాతలను కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు... ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కి సంబంధించి ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని



రావాలని కలెక్టర్ ఏఈఆర్ఓ లను ఆదేశించారు.. కర్నూలు, పాణ్యం నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ కర్నూలు, పాణ్యం ఏఈఆర్ఓ లను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి రీ ఓపెన్ అయిన కేసులకి సంబంధించి రీ వెరిఫికేషన్ చేసి, స్వయంగా అర్జిదారులతో మాట్లాడి, ఎండార్స్మెంట్ నేరుగా వారికి పిలిపించి ఇవ్వాలన్నారు.. రీ ఓపెన్ అయిన కేసులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రీ ఓపెన్ కేసుల శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ లో 12 రోజుల నుండి 1 అర్జీ ఉండడం ఏంటని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ప్రశ్నించారు?? లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ ఫీడ్ బ్యాక్ లో 100 శాతం మంచి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు..వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఐవితో అధైర్యపడవద్దు..సరైన చికిత్సతో ఆరోగ్య జీవనం సాధ్యం




## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల పెన్ పవర్, డిసెంబరు 01:అందరూ సమానమే - హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని మందులతో జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే - 2025 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు నిర్వహించే ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు సమాన హక్కులు కలిగినవారే.... సరైన మందులు, సమయానికి చికిత్సతో దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు" అని తెలిపారు. బాధితుల పట్ల ఏ విధమైన వివక్ష, అపోహలు సమాజంలో ఉండకూడదని, హెచ్ఐవి ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. రక్తాన్ని స్వీకరించే ముందు తప్పనిసరిగా పరీక్షించుకోవడం, సురక్షిత జీవన విధానాలు పాటించడం ప్రతి కుటుంబం అనుసరించాల్సిన బాధ్యత అని కలెక్టర్ సూచించారు. తరువాత హెచ్.ఐ.వి బాధితులతో అల్పాహార విందులో పాల్గొన్న కలెక్టర్, "సమయానికి పరీక్ష - సమయానికి చికిత్స - సురక్షిత జీవనశైలి ఎయిడ్స్ నివారణకు ప్రధాన ఆయుధాలు" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, డీసిహెచ్ఎస్ లలిత, వైద్య సిబ్బంది, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



కర్నూలు, పెన్ పవర్ డిసెంబర్ 01:పదవ తరగతి లో మంచి ఉత్తీర్ణతతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి విద్యార్థులతో మాట్లాడుతూ కోరారుసోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం సునయన ఆడిటోరియంలో పి జి ఆర్ ఎస్ లో గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని కర్నూలు, ఆలూరు, రాతన గ్రామాల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మొత్తం 64 మంది పదవ తరగతి విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గిరిజన సంక్షేమ శాఖ అందించిన ఈ స్టడీ మెటీరియల్ను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలు, సౌకర్యాలను పూర్తిగా ఉపయోగించుకొని చదువులో రాణించాలని పిలుపునిచ్చారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి, భవిష్యత్తులో మంచి స్థానాలను సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారుఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ , ప్రధాన ఉపాధ్యాయుడు శివ కృష్ణ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమర్థవంతమైన సేవలు...

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు,పెన్ పవర్ డిసెంబరు,01:- ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని పి.జి.ఆర్.ఎస్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారుసోమవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పి.జి.ఆర్.ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ..జిల్లాలో ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పి.జి.ఆర్.ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి ఒక్క అర్జీపై సమగ్రంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదులపై ఎట్టి పరిస్థితుల్లోనూ బి.యాండ్.ఎస్.ఎల్.ఏ (%దీవఎశీఅఌూూ%) కు వెళ్లకూడదు. నిర్ణీత గడువులోపే కేసులు పరిష్కరించేలా ప్రతి శాఖ అధికారి కట్టుబడి ఉండాలి అని అన్నారు. ప్రతి అర్జీదారుని ప్రత్యక్షంగా కలిసే ప్రయత్నం చేసి, వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సమాధానం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. అందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల అర్జీలు కేవలం ఫైళ్లుగా కాకుండా వారి సమస్యలుగా చూడాలని, ప్రతి కేసు పరిష్కారం ప్రజా సేవకు ప్రతిబింబంగా భావించాలన్నారు. బాధ్యత, క్రమశిక్షణ, పారదర్శకతతో విధులకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

## సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అంద చేయండి

**తనవంతుగా 10,000 రూ -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

కర్నూలు, పెన్ పవర్ డిసెంబర్ 1: దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిజిఆర్ఎస్ లో అధికారులకు విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఫండుకు తనవంతుగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించారు ప్రతి ఉద్యోగి , అధికారులు కూడా తమ వంతు గా ఆర్థికము గా సహకారం అందించాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ ఫండ్ కు విరాళాలు అందచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య , సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు దూరమేనా

**విజయవాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపించడం లేదు. మరో రెండు నెలలు మాత్రమే ఎన్నికలకు సమయం ఉంది. జవరి లో ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నిలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా మాత్రం జగన్ ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎటూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు ఉంటాయని భావించి వాటిని వదిలేశారా? అన్న అనుమానం వ్యక్తమవుతుంది. నిజానికి స్థానికసంస్థల ఎన్నిలకు ముందస్తు ప్రిపరేషన్ చేసుకోవాలంటే తొలుత నియోజవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాలి. అనేక నియోజకవర్గాల్లో ఇప్పటికీ పార్టీకి ఇన్ ఛార్జులు లేరు.అంటే జగన్ స్థానిక సంస్థల ఎన్నికలపై సీరియస్ గా లేనట్లే కనిపిస్తుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తర్వాత మాత్రమే తమ ఓటు బ్యాంకు, పార్టీ క్యాడర్ గ్రామ, మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో స్థిరపడుతుందని జగన్ భావిస్తున్నప్పటికీ ఇప్పటి నుంచే ఎందుకన్న ధోరణిలో జగన్ ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లాల పర్యటనలు చేయాల్సిన అవసరం లేదు. అలాగని ఊరికే కూర్చోకూడదు. ముందుగా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించడంతో పాటు లోకల్ ఎన్నికలకు సంబంధించి తన మనసులో ఉన్న మాటలను నియోజకవర్గాల ఇన్ ఛార్జులకు చెప్పాలి. అప్పుడే అభ్యర్థుల ఎంపికలో ఒక స్పష్టత ఉంటుంది.అభ్యర్థుల ఎంపిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకం. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో కూర్చుని అభ్యర్థులను నిర్ణయించలేరు. అలాగని ఎన్నికలు జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ బలంగా నిలబడాలంటే జగన్ స్వయంగా రంగంలోకి దిగి ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం కావాల్సి ఉంటుంది. కానీ వైసీపీ ఓటమి పాలయి రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకూ అలాంటి చర్యలు తీసుకోలేదు. కొన్ని పర్యటనలకు వెళుతున్నా.. జనం, క్యాడర్ భారీగానే వస్తున్నప్పటికీ వారు ఎన్నికల సమయం ఉండేవరకూ జగన్ వారితో ముఖాముఖి మాట్లాడుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి పనులను కూడా చేపట్టకపోతే కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడటానికి కూడా రారు. జగన్ ఇప్పటికైనా మేలుకుంటే మంచిదన్న సూచనలు సీనియర్ నేతల నుంచి వినిపిస్తున్నాయి.

# ఇక పెరిగేది ఎప్పుడూ...

**విశాఖపట్టణం, డిసెంబర్ 1, పెన్ పవర్:** దేశంలో బీజేపీకి బలమైన నాయకత్వం ఉంది. మోదీ, అమిత్ షా వంటి వారు ఎప్పటికప్పుడు రాజకీయ వ్యూహాలను రచించుకుంటూ పార్టీని అన్ని రాష్ట్రాల్లో గెలుపు దిశగా తీసుకెళుతున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం మోదీ, అమిత్ షా చేతుల్లో లేదని వారికీ అర్థమయింది. ఇక్కడ రాష్ట్ర స్థాయి నేతలు ఎవరూ పెద్దగా పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేసేందుకు ప్రయత్నించరు. గత కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీకి ఏపీలో పట్టు లేదు. ఒంటరిగా పోటీ చేస్తే సింగిల్ డిజిట్ ఓటింగ్ శాతానికి మాత్రమే పరిమితమవుతుంది. అందుకే టీడీపీ, జనసేన అండతోనే పార్లమెంటు స్థానాలయినా, అసెంబ్లీ సీట్లయినా గెలిచింది. బీజేపీ నేతలు తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు ఇప్పటి నుంచి కాదు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కానీ, విభజన తర్వాత కానీ బీజేపీ ఏపీలో ఏదైనా బలపడిందా? అంటే లేదనే సమాధానమే వస్తుంది. పోనీ నాయకత్వం సరైనది లేదా? అంటే ఎందుకు లేరు.. ముప్పవరపు వెంకయ్య నాయుడు నుంచి కంభపాటి హరిబాబు, సోము వీర్రాజు, పురంద్రీశ్వరి.. నేడు మాధవ్ ఇలా రాజకీయాల్లో పట్టున్న వారే. కొంత జనాకర్షణ కలిగిన నేతలే. సామాజికవర్గం అండగా ఉన్న లీడర్లే. కానీ ఏ నియోజకవర్గంలోనూ ఒంటరిగా గెలిచేటంతగా పార్టీని తీసుకెళ్లలేకపోవడానికి కారణాలపై ఇంత వరకూ కమలం పార్టీలో అంతర్మథనం జరగలేదు. పొరుగున ఉన్న తెలంగాణలో ఒంటరిగా బీజేపీ బలపడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఇంత వరకూ ఒక్క పర్సెంట్ కూడా ఎదగలేదన్నది యదార్థం.దీనిపై కేంద్ర నాయకత్వం కూడా ఒకింత సీరియస్ గానే ఉందని తెలిసింది. కేంద్ర మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు, గవర్నర్ గిరీ కట్టపెట్టినా ఏ మాత్రం ఫలితం ఎందుకు ఉండలేదని జాతీయ స్థాయి నాయకత్వంలో చర్చ ప్రారంభమయినట్లు తెలిసింది. ఎప్పటికీ ఇతరులపై ఆధారపడి ఎన్నేళ్లు రాజకీయాలు చేయాలన్న అసహనం కూడా అగ్రనాయకత్వం వ్యక్తం చేస్తున్నట్లు కనపడుతుంది. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీని తమ జాబితా నుంచి తొలగించినట్లేనని భావిస్తుంది. అలాగని పార్టీని పూర్తిగా వదిలేయడం మంచిది కాదని, త్వరలోనే కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకులను పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కూడా లేకపోలేదన్నది హస్తిన వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరి ఇప్పటికైనా బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కదలిక వస్తుందా? లేదా? అన్నది చూడాలి.

# కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్"

**విజయవాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:**మూడేళ్ల క్రితం ఢిల్లీ, తమిళనాడులో కనిపించిన 'స్క్రబ్ టైఫస్ " అనే జ్వరాలు ఇప్పుడు కృష్ణా జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం నుంచి వచ్చే రోగుల్లో నమోదు అవుతున్నాయని అంటున్నారు కొందరు డాక్టర్లు. చాలా కాలం హై ఫివర్, ప్లేట్ లెట్స్ పడిపోవడం వంటివి దీని లక్షణాలుగా వారు చెబుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన వాళ్ళు వెంటనే సరైన వైద్యం తీసుకోకుంటే కొన్నిసార్లు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని కృష్ణా జిల్లా నుంచి వస్తున్న కేసుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయని విజయవాడకు చెందిన ఊపిరి హాస్పిటల్స్‌లో ఎండీగా పని చేస్తున్న %ణతీ%. రఘు రామ్ ఒక వీడియోలో తెలిపారు. అయితే విజయవాడ నుంచి జ్వరంతో వచ్చిన వాళ్లలో ఈ వ్యాధి ఇంతవరకూ కనిపించలేదని ఆయన అన్నారు మట్టిలో ఉండే చిన్న నల్లిలాంటి క్రిమి కాటుతో ఈ వ్యాధి వస్తుంది. చాలా కాలం జ్వరం ఉండడం ప్లేట్లు లెట్స్ పడిపోవడంతో ఇది "డెంగీ " అని భ్రమ పడతారు. కానీ నిర్ణీత పరీక్షలతో ఈ వ్యాధి ని నిర్ధారించవచ్చని డాక్టర్స్ చెబుతున్నారు. అందుకే సాధారణ జ్వరం అని ఆలస్యం చేయకుండా లక్షణాలు కనిపించగానే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా వారు ప్రజలకు సూచిస్తున్నారు. సాధారణంగా శీతాకాలంలో అక్కడక్కడా ఈ వ్యాధి కనిపిస్తుందని ఎక్కువగా కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ పురుగు ఇప్పుడు సిటీల్లో సైతం కనిపించడం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మట్టిలో కలిసిపోయే ఈ పురుగు కాటు వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయని నిర్లక్ష్యం చేస్తే బాడీలో మల్టీపుల్ ఆర్గాన్స్ దెబ్బ తినే ప్రమాదం ఉందని డాక్టర్స్ అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ఈ వ్యాధి సోకితే అలాంటివారు రికవర్ కావడం కాస్త కష్టం అని డాక్టర్ రఘురామ్ అభిప్రాయపడ్డారు. ఇది అంతా ప్రజల్లో అవగాహన పెంచడం కోసమేననీ ఆయన అన్నారు.

వ్యాధి ప్రధాన లక్షణాలు

1) ఎక్కువ కాలం జ్వరం
2) విపరీతమైన ఒంటి నొప్పులు
3) తలనొప్పి
4) కొన్ని సార్లు తలనొప్పి
5) ప్లేట్ లెట్స్ పడిపోవడం
6)క్రియాటిన్ పెరగడం

ప్రస్తుతం శీతకాలం సీజన్ నడుస్తున్న నేపథ్యంలో ఒకటికి రెండు రోజులు జ్వరం గనక ఎక్కువగా ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ వద్దకు వెళ్లాలని లోకల్ ఆర్ఎంపీ డాక్టర్లు లేదా సొంత వైద్యంపై ఎక్కువగా ఆధారపడద్దని ఎక్స్పర్ట్లు చెబుతున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ప్రభుత్వం కూడా కృషి చేయాలి అనేది వారి సూచన.

# విశాఖలో మల్టీ లెవల్ పార్కింగ్..

**విశాఖపట్టణం, డిసెంబర్ 1, పెన్ పవర్:** ఆసియా ఖండంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి. అటు అనకాపల్లి నుంచి ఇటు భోగాపురం వరకూ అన్ని ప్రాంతాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. అయితే విశాఖను మాత్రం ట్రాఫిక్ కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. విశాఖలో పెరుగుతున్న జనాభాకు తోడుగా వాహనాల సంఖ్య పెరగటం , మౌలిక సదుపాయాలు కొరత దీనికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. అలాగే విశాఖ పోర్టు ప్రాంతం కావటంతో.. పోర్టు, పారిశ్రామిక ప్రాంతాల వద్ద క్రేన్లు, భారీ ట్రక్కులు తిరుగుతూ ఉంటాయి. దీంతోనూ వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతూ ఉంటుంది. ఇరుకైన రహదారులు, జంక్షన్లు కూడా విశాఖలో ట్రాఫిక్ సమస్యకు కారణమనే వాదన ఉంది. సిగ్నల్ సమన్వయం లేకపోవటంతో పాటుగా రింగ్ రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంలో జాప్యం కూడా కారణమేనన్న విమర్శలు ఉన్నాయి. ఇక విశాఖలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పోలీసులు అస్త్రం యాప్ వంటి టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నారు. కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణంపై అధికారులు ఫోకస్ పెట్టారు.అయితే విశాఖవాసులను ట్రాఫిక్ సమస్యలతో పాటు మరో సమస్య కూడా వేధిస్తోంది. అదే పార్కింగ్ సమస్య. సరైన పార్కింగ్ సదుపాయాలు లేక చాలాచోట్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జగదాంబ జంక్షన్, విశాఖ కేజీహెచ్, విశాఖ కలెక్టరేట్లతో పాటుగా ఇతర గవర్నమెంట్ ఆఫీసుల వద్ద కూడా పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే ఈ సమస్యకు ప్రస్తుతం కాస్త ఉపశమనం కలిగిందనే చెప్పొచ్చు. పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ రూ.11 కోట్లతో జగదాంబ జంక్షన్ వద్ద మల్టీలెవల్ కారు పార్కింగ్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఇది అందుబాటులోకి వచ్చింది.ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌ను ఐదు అంతస్తులతో ఏర్పాటు చేశారు. ఇనుప గ్రిల్స్‌తో తయారు చేసి, వాహనాల పార్కింగ్ కోసం హైడ్రాలిక్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. వీఎంఆర్‌డీఏ కార్యాలయం వద్ద కూడా ఇదే తరహాలో మల్టీ లెవల్ కారు పార్కింగ్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్‌లో వాహనానికి గంటకు 40 రూపాయలు వసూలు చేస్తున్నారు. మొదటి గంటను 40 రూపాయలు.. ఆ తర్వాతి నుంచి ప్రతి గంటకూ 20 రూపాయలు చొప్పున అద్దె నిర్ణయించారు. వాహనదారుల సౌలభ్యం కోసం 3 వేల 500 రూపాయలతో నెలవారీ పార్కింగ్ పాస్ కూడా అందుబాటులోకి తెచ్చారు.

# భూసేకరణకు అంతే లేదా...

**విజయవాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:**
ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూమిలిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.మొదటి దశలో ఇచ్చిన
భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో విమనశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తు1 న్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.

**తప్పు పడుతున్న వైసీపీ, కాంగ్రెస్**

అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్ వద్దని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల స్పష్టం చేసారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా జరుగుతోందన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు.. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉందన్నారు. 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు. 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకో చెప్పాలని డిమాండ్ చేసారు. అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నారని.. అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నరని మండిపడ్డారు. అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా అని ప్రశ్నించారు. 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు.. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు. రెండో విడత భూములు ఇవ్వక పోతే.. అమరావతి రాజధాని కాదు అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. మొదటి దశ భూములకు విలువ ఉండాలి అంటే రెండో విడత ఇవ్వాలి అనడం దుర్మార్గమన్నారు. రెండో విడత భూములు ఇవ్వకపోతే రాజధాని నిర్మాణం జరగదా ? 29 వేల మంది రైతులు మిమ్మల్ని ఏమనుకోవాలి ? మంత్రి నారాయణ కేవలం 700 వందల ఎకరాలు మాత్రమే మిగిలింది అని చెప్పారట .. 54 వేల ఎకరాల్లో 700 ఎకరాలు మిగలడం ఏంటని ప్రశ్నించారు. చేసిన భూ కేటాయింపులకు ఎంత ఆదాయం...ఎన్ని ఉద్యోగాలు వస్తాయి ? ఈ వివరాలు అన్ని ఎందుకు దాచి పెడుతున్నారో చెప్పాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఒలంపిక్స్ నిర్వహించిన బీజింగ్,లండన్ దేశాల్లో చూస్తే 150 ఎకరాల్లో దాటలేదు. ఇక్కడ స్పోర్ట్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకో చెప్పాలన్నారు. విశాఖ %జ××% సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 13 లక్షల కోట్లు ఇందులో 90 శాతం విశాఖలోనేనని గుర్తు చేశారు. మొదటి విడత రైతులకు న్యాయం చేయని వాళ్ళు..రెండో విడత రైతులకు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అయినప్పుడు ఇన్ని లక్షల కోట్లు ఎందుకు అప్పు చేస్తున్నారు ? . సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పి భూములు ఎందుకు అమ్మాలని చూస్తున్నారు వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు కూడా ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించారు. అమరావతి రాజధాని అభివృద్ధిని 'మెగా సీరియల్'లా నడుపుతూ రైతుల భూములపై దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతికి అసలైన 'విలన్' చంద్రబాబు నాయుడేనన్నారు. పదేళ్ల క్రితం చంద్రబాబు 'ప్రపంచస్థాయి రాజధాని' నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, రైతులను మోసం చేశారు. ఏపీకి ప్రపంచ స్థాయి రాజధాని అవసరం లేదన్నారు. ఇప్పటికీ తొలి విడత భూములకు పూర్తిగా రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదన్నారు. రైతులు అడిగితే అధికారులు అవమానపరుస్తున్నారు. 18 నెలల్లో రాజధాని ప్రాంతంలో తట్టెడు మట్టి ఎత్తలేదని అంబటి ఆరోపించారు. అమరావతిలో ఒక్క శాశ్వత భవనం కూడా లేదని, చంద్రబాబు నిర్మించినవన్నీ తాత్కాలికమేనని అంబటి రాంబాబు చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే భూముల ధరలు పెరుగుతాయని ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు

# పిఠాపురంలో నిండా మునిగిన అధికారులు

**కాకినాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:**
పిఠాపురం మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం.. వైసీపీ నేతల మాటలు విని నిండా మునిగారా..?ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతి అధికారులపై చర్యలకు ఆదేశించింది ప్రభుత్వం.. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ చేసిన అధికారులకు అక్రమాల దోపిడీ బట్టబయలయ్యింది.. దీంట్లో భాగంగా కొందరు అధికారులపై చర్యలకు ఉపక్రమించారు ఉన్నతాధికారులు.. పిఠాపురం మున్సిపాలిటీలో గత పాలకులను నమ్మి పనిచేసిన పాపానికి కొంత మంది అధికారులు నిండా మునిగిపోయిన పరిస్తితి కనిపిస్తోంది.. పిఠాపురం మున్సిపాల్టీలో గతంలో ఇక్కడ పనిచేసిన ఇద్దరు డీఈలతోపాటు, ముగ్గురు ఏఈలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అధి కారులు ఇచ్చిన నివేదికపై అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన పాపాలకు ఇప్పుడు అధికారులు బలవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది.పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతికి అంతే లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.. చేయని పనులకు బిల్లులు పెట్టుకుని దోపిడీ పర్వానికి పాల్పడ్డారని ప్రజలు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న నాథులు లేని పరిస్థితి కనిపించింది.. వేయని తాగునీటి పైపులైను వేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం, వేయని రోడ్లు వేశామని బిల్లులు సృష్టించి కాజేయడం వంటి ఆరోపణలు ఇక్కడ పనిచేసిన అధికారులపై తీవ్రంగా ఉంది.. వైసీపీ పాలనలో పిఠాపురం మున్సిపాల్టీలో 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి జరిగిన అభివృద్ధి పనుల్లో సుమారు రూ.7 కోట్ల నిధులు గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తగా ఆ ఆరోపణలు, ఫిర్యాదులు అన్నీ బుట్టదాఖలు అయ్యాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, పైగా పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలిచాక అందరిలోనూ భయం మొదలయ్యింది.. పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పేరిట అనేక అవకతవకలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. వీటిలో ముఖ్యంగా జగ్గయ్యచెరువు కాలనీ, డ్రైవర్స్ కాలనీతోపాటు, మాధవపురం రోడ్డులోని మున్సిపాల్టీకి చెందిన ప్రాంతంలో జరిగిన పనుల్లో లోని భారీ అవకతవకలను విజిలెన్స్ అధికారుల కమిటీ గుర్తించింది. గుడ్డిగా పనులు చేసి, బిల్లులు మంజూరు చేసారని. అన్ని తెలిసి అధికారులు వ్యవహరించారని నిర్ధారించింది. ఏకంగా రూ.30 లక్షల నిధులకు అసలు పనులు జరగలేదని, అయినప్పటికీ ఆ నిధులను డ్రా చేసినట్లు తేల్చింది. వీటితోపాటు పనులు నాసిరకం, ఇష్టానుసారంగా నిధుల దుర్వినియోగం జరిగాయని విజిలెన్స్ లో స్పష్టం చేసింది. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1339 ని విడుదల చేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.పిఠాపురం మున్సిపాల్టీలో డీఈలుగా పనిచేసిన భవానీ శంకర్, ఎమ్.టి.హుస్సేన్ పాటు, ఏఈలుగా పనిచేసిన వంశీ అభిషేక్, నరసింహ రావు, రత్నవల్లిలపై ప్రభుత్వం చర్యలకు ఆదే శించింది. వీరు పనిచేసిన కాలంలో జరిగిన పనుల్లో భారీ అవకతలను విజిలెన్స్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. 184 పేజీలతో కూడిన ఆ నివేదికతో కలిపి ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని తాజాగా జీవో జారీ చేసింది. ఆరోపణలను ఎదుర్కొంటున్న ఈ అధికారులంతా ప్రస్తుతం వేరే చోట్ల పనిచేస్తున్నారు.అప్పట్లో పిఠా పురంలో ఉన్న వైసీపీ నేతల అండతో వీరంతా ఇష్టా నుసారంగా అవకతవకలకు ఆజ్యం పోశారు. ముఖ్యంగా వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకు గు గుడ్డిగా ఎమ్ బుక్ లను చేయడం. బిల్లులు డ్రా చేసేందుకు అనుకూలంగా సంతకాలు చేశారు. జరగని పనులకు కూడా జరిగినట్లుగా చూపించి నిధులు డ్రా చేసి అడ్డంగా బుక్కయ్యారు. గతంలో దీనిపై పిఠాపురం టీడీపీ కౌన్సిలర్లు పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లో చర్చించడం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం చేసినప్పటికీ, అప్పట్లో వైసీపీ అండతో వీరంతా లెక్క చేయకుండా పని చేశారు. ప్రస్తుతం ఆ పర్యవసనాలను ఎదుర్కొంటున్నారంటున్నారు.




# ప్రతిపక్ష పార్టీపై ప్రశ్నలా...నారాయణ... నారాయణ




**విజయవాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:**
సీపీఐ జాతీయ నేత నారాయణ చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత కిందకు చేరేలా చేస్తున్నాయి. అసలే దేశంలోనే కాదు.. అన్ని రాష్ట్రాల్లో సీపీఐ అనేది ఎక్కడా కనిపించడం లేదు. ఇప్పుడు ఏపీలోనూ నారాయణ పూర్తిగా పార్టీని తుడిచిపెట్టడానికి కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తుంది. నారాయణ చచ్చిపోయిన పామును చంపుతూనే ఉండటం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. వైసీపీ పై ఇప్పుడు ఎన్ని విమర్శలు చేసినా ఫలితం లేదు. సీపీఐ ఒక్క అడుగు కూడా పైకి లేవదు. పరకామణి కేసులో వెంటనే స్పందించిన సీపీఐ నారాయణ రాజధాని అమరావతి రెండో దశ భూసమీకరణ విషయంలో అసలు మాట్లాడకపోవడం కూడా చర్చనీయాంశమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పై కూడా పెదవి విప్పడం లేదుప్రజలకు పనికి రాని వాటిన్నంటినీ నారాయణ పట్టుకుని వేలాడుతున్నట్లే కనపడుతుంది. బిగ్ బాస్ పై పెద్ద పోరాటమే చేస్తున్నాడు. అది అవసరమా? చూసేవారు చూస్తారు. లేకుంటే లేదు. వైసీపీ ఇప్పుడు అధికారంలో లేదు. దానిని ప్రశ్నించి నిలదీసినా ఏ మాత్రం ప్రయోజనం లేదు. అసలు విషయాలను పక్కన పెట్టి రాజధాని అమరావతి కోసం పదకొండేళ్ల క్రితం భూములిచ్చిన రైతులకు అండగా నిలబడాల్సిన నారాయణ అది పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పరకామణి కేసులో సీఐడీ చర్యలు తీసుకుంటుంది. అందులో తప్పు జరిగిందని భావిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ రాజధాని రైతులకు అండగా నిలిచేదెవరు? ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన నారాయణ ప్రతిపక్షాన్ని నిలదీయడంలో అర్థం లేనిదన్న కామెంట్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్నాయి.అసలు నారాయణ తన పార్టీ నిర్ణయాన్ని స్పష్టంగా చెబితే బాగుంటుంది. నాడు రాజధాని అమరావతిలోనే ఉండాలని సీపీఐ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఉద్యమం చేశారు. అది వైసీపీ ప్రభుత్వ హయాంలో. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేయడంలోనూ, రాజధాని అమారావతి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్నయాలను ప్రశ్నించడంలోనూ నారాయణ ఎందుకో వెనకబడినట్లే కనిపిస్తుంది. బీజేపీతో చేతులు కలిపిన టీడీపీని పరోక్షంగా నారాయణ సమర్థిస్తున్నారన్న ప్రచారం మాత్రం సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా జరుగుతుంది. పరకామణి సంగతి పక్కన పెట్టి నారాయణా.. ఇకనైనా రైతుల పక్షాన నిలిస్తే బాగుంటుందన్న సూచనలు సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. మరి నారాయణ మారతారా? లేదా?

## గిల్ కారణంగానే ఆలస్యం.. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు
# భారత జట్టు ప్రకటన ఎప్పుడంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ప్రస్తుతం సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతూ బిజీగా ఉంది. మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ముగిసిన తర్వాత సఫారీలతో 5టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. మరో వారం రోజుల్లో సిరీస్ స్టార్ట్ కానుంది. అయితే టీమిండియా స్క్వాడ్ ను సెలక్టర్లు ఇంకా ప్రకటించలేదు. రిపోర్ట్స్ ప్రకారం టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ కోసం టీ20 స్క్వాడ్ ఆలస్యం అవుతున్నట్టు తెలుస్తోంది. గిల్ వేగంగా కోలుకుంటున్నాడు. మరో రెండు నెలల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుండడంతో గిల్ ను బీసీసీఐ ఖచ్చితంగా సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ లో ఆడించే ఉదేశ్యంలో ఉన్నట్టు టాక్. మంగళవారం (డిసెంబర్ 2) భారత టీ20 జట్టును ప్రకటించే అవకాశం ఉంది. సౌతాఫ్రికాతో మెడ నొప్పి కారణంగా తొలి టెస్ట్ మధ్యలోనే వెళ్లిపోయిన గిల్..ఆ తర్వాత జరిగిన రెండో టెస్టుకు దూరమయ్యాడు. మెడ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ప్రస్తుతం సౌతాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్ లోనూ గిల్ ను ఎంపిక చేయలేదు. వస్తున్న సమాచార ప్రకారం గిల్ ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో సౌతాఫ్రికాతో జరగబోయే 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ కు గిల్ బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గిల్ కారణంగానే టీ20 స్క్వాడ్ ఆలస్యం అయినట్టు సమాచారం. తాజాగా బీసీసీఐ అధికారి ఒకరు గిల్ గాయంపై అప్ డేట్ ఇచ్చారు. "ప్రస్తుతానికి గిల్ బాగున్నాడు. ด

గిల్ కోల్‌కతా నుండి గౌహతి, గౌహతి నుండి ముంబై, ముంబై నుండి చండీగఢ్.. ఇప్పుడు చండీగఢ్ నుండి బెంగళూరు వరకు ఎలాంటి అసౌకర్యం లేకుండా విమానాలలో ప్రయాణించాడు. ప్రస్తుతం అతన్ని జట్టులోకి తీసుకొని రావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. అలాగని గిల్ ను తొందర పెట్టట్లేదు. అతను 100% ఫిట్ నెస్ సాధిస్తేనే సౌతాఫ్రికాతో సిరీస్ కు అందుబాటులో ఉంటాడు. అతను ఒక ముఖ్యమైన ఆల్-ఫార్మాట్ ఆటగాడు. అతను త్వరగా ఫిట్ నెస్ సాధించి సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నాను. అని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు.

**డిసెంబర్ 9 నుంచి టీ20 సిరీస్:**

వన్డే సిరీస్ తర్వాత భారత జట్టు టీ20 సిరీస్ ఆడనుంది. డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు మొత్తం 5 టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. డిసెంబర్ 9న కటక్ వేదికగా తొలి టీ20.. డిసెంబర్ 11 న్యూ చండీగఢ్ వేదికగా రెండో టీ20.. డిసెంబర్ 14న ధర్మశాల వేదికగా మూడో టీ20.. డిసెంబర్ 17న లక్నో వేదికగా నాలుగో టీ20.. డిసెంబర్ 19న అహ్మదాబాద్ లో ఐదో టీ20 జరుగుతాయి. టీ20 మ్యాచ్ లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి.

# బీసీసీఐకి బిగ్ టెన్షన్.. డ్రెస్సింగ్ రూమ్‌లో గంభీర్‌ను పట్టించుకోని రోహిత్, కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా సీనియర్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ కూడా భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో విబేధాలు ఉన్న వార్త ఒకటి వైరల్ అవుతోంది. రోకో జోడీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటి నుంచి డ్రెస్సింగ్ రూమ్ లో గంభీర్ తో ఈ స్టార్ ప్లేయర్లకు మంచి సాన్నిహిత్యం లేనట్టు అర్థమవుతోంది. ఆస్ట్రేలియాతో సిరీస్ కు ముందు గంభీర్, అగార్కర్ ఇద్దరూ కూడా రోహిత్, కోహ్లీ భవిష్యత్ పై క్లారిటీ ఇవ్వలేదు. పైగా వీరిద్దరూ 2027 వన్డే వరల్డ్ కప్ వరకు కొనసాగడం కష్టమే అన్నట్టు మాట్లాడారు. అయితే వీరిద్దరూ ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉన్నారు. గంభీర్ తో రోహిత్, కోహ్లీ ఇద్దరూ మాట్లాడినట్టు కనిపించలేదు. సౌతాఫ్రికాతో సెంచరీ చేసిన తర్వాత కోహ్లీ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్తూ గంభీర్ ను పట్టించుకోలేని వీడియో ఒకటి వైరల్ అవుతోంది. రోకో ఫ్యాన్స్ గంభీర్ పై సోషల్ మీడియాలో ఫైర్ అవుతున్న విధానం బీసీసీఐని టెన్షన్ కు గురి చేస్తోంది. వీరి మధ్య త్వరలోనే బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. "గౌతమ్ గంభీర్ తో సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల మధ్య సంబంధాలు అంత బాగా లేవు. ఇద్దరు ఆటగాళ్ల భవిష్యత్తుకు సంబంధించి సమావేశం ఉండవచ్చు. రాయ్‌పూర్ లేదా విశాఖపట్నంలో ఈ మీటింగ్ జరగొచ్చు". అని రిపోర్ట్స్ చెప్పడం షాకింగ్ కు గురి చేస్తోంది. వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చిన వీరిద్దరూ తమ ఆట తీరుతో అదరగొట్టారు. నాలుగు మ్యాచ్ ల్లో రోహిత్ ఒక సెంచరీ.. రెండు హాఫ్ సెంచరీలు చేశాడు. మరోవైపు కోహ్లీ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. రోకో జోడీ రిటైర్మెంట్ వార్తలకు తమ సూపర్ తో చెక్ పెట్టారు. మరోవైపు సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ వైట్ వాష్ తర్వాత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను తొలగించే ప్రతిపాదనను బీసీసీఐ తోసిపుచ్చింది. జట్టు పరివర్తన దశలో ఉన్నందున బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకోవడానికి తొందరపడదని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. సెలెక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్‌తో బోర్డు చర్చలు జరుపుతుందని గంభీర్ ను తొలగించే ఆలోచన లేదని బీసీసీఐ అధికారి అన్నారు.

**హెడ్ కోచ్ గా గంభీర్ కు మిశ్రమ ఫలితాలు:**

టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ అడుగుపెట్టినప్పటి దగ్గర నుంచి భారత జట్టు టెస్టుల్లో విజయాల కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. వైట్ బాల్ ఫార్మాట్ లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిల్ గెలిచినా టెస్టుల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతుంది. తాజాగా సౌతాఫ్రికాతో ముగిసిన రెండో టెస్టులో ఓటమి తర్వాత గంభీర్ పై విమర్శలు ఎక్కువయ్యాయి. ఇప్పటివరకు గంభీర్ కోచ్ గా భారత జట్టు ఆరు టెస్ట్ సిరీస్ లు ఆడింది. వీటిలో రెండు గెలిచి మూడు ఓడిపోయింది. ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ సమమైంది. గెలిచిన రెండు సిరీస్ లు కూడా బలహీనమైన బంగ్లాదేశ్, వెస్టిండీస్ లపై కావడంతో గంభీర్ హెడ్ కోచ్ గా ఇప్పటివరకు విఫలమయ్యాడనే చెప్పాలి.

## కౌల్‌ను వెనక్కి నెట్టి టాప్‌కు.. డొమెస్టిక్ క్రికెట్‌లో సన్ రైజర్స్ ఫాస్ట్ బౌలర్ ఆల్‌టైం రికార్డ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ డొమెస్టిక్ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సౌరాష్ట్ర ఫాస్ట్ బౌలర్ జయదేవ్ ఉనద్కట్ చరిత్ర పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ గా నిలిచాడు. ప్రస్తుతం ఉనాద్కట్ ఖాతాలో 121 వికెట్లు ఉన్నాయి. 120 వికెట్లతో సిద్ధార్థ్ కౌల్ తో సంయుక్తంగా టాప్ లో ఉన్న ఈ సౌరాష్ట్ర పేసర్.. ఆదివారం (నవంబర్ 30) ఢిల్లీతో జరిగిన మ్యాచ్ లో వికెట్ తీసుకొని అగ్రస్థానానికి చేరుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు ఓవర్లలో 22 పరుగులు మాత్రమే ఇచ్చి నితీష్ రాణా వికెట్ తీనుకున్నాడు. జయదేవ్ ఉనద్కత్ 121 వికెట్లు తీసి అగ్రస్థానంలో ఉండగా.. సిద్ధార్థ్ కౌల్ (120 వికెట్లు), పియూష్ చావ్లా (113 వికెట్లు), లుక్మాన్ మెరివాలా( 108 వికెట్లు) ,చామా మిలింద్ (107 వికెట్లు) వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఉనద్కత్ ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో ఈ సౌరాష్ట్ర ఫాస్ట్ బౌలర్ ను సన్ రైజర్స్ రూ.కోటి రూపాయలకు సొంతం చేసుకుంది. గత సీజన్ లో ఓవరాల్ గా 7 మ్యాచ్ లాడిన ఉనాద్కట్ 11 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. 2026 ఐపీఎల్ లో సన్ రైజర్స్ జట్టు ఈ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ ను రిటైన్ చేసుకుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఢిల్లీతో జరిగిన ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర 10 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. యష్ ధుల్ 30 బంతుల్లో 47 పరుగులు చేసి మంచి ఆరంభం ఇచ్చాడు. ఆ తర్వాత నితీష్ రాణా 41 బంతుల్లో 76 పరుగులు చేసిజట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఆయుష్ బదోనీ 25 బంతుల్లో 33 పరుగులు.. అనుజ్ రావత్ 8 బంతుల్లో 17 పరుగులు చేసి రాణించారు. ఛేజింగ్ లో సౌరాష్ట్ర 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేయగలిగింది.



# పెళ్లి తర్వాతా రకుల్ కెరీర్ ఏం మార్లేదు!



రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు సినిమాలకు దూరమై నాలుగేళ్లవుతుంది. %-%కొండపొలం%-% తర్వాత అమ్మడు పూర్తిగా హిందీకే పరిమితమైంది. అక్కడ అవకాశాలకు కొదవలేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రయాణం సాగిస్తుంది. హిట్లు కంటే ప్లాపు లే ఎక్కువ కనిపిస్తున్నాయి. మరి నటిగానైనా మార్క్ వేసిందా? అంటే! ఆ రేంజ్ పెర్ఫార్మెన్స్ ఏ సినిమాలోనూ ఇవ్వలేదు. ఖాళీ లేకుండా సినిమాలు చేస్తుందనే మాట తప్ప? అంతకు మించి ఇప్పటి వరకూ హిందీలో రకుల్ సాధించింది ఏం లేదు.

**సక్సెస్ కు ఆమడ దూరంలో:**

గత ఏడాది ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. నిర్మాత జాగీభగ్నానీ తో ప్రేమ బంధానికి పుల్ స్టాప్ పెట్టి స్టాప్ పెట్టి ఓ ఇంటిదైంది. సాధారణంగా వివాహమైతే జీవితంలో కొత్తగా మార్పులొస్తాయంటారు. కెరీర్ మరింత గొప్పగా మారుతుందని అంటారు. కానీ రకుల్ విషయంలో అలాంటి అద్భుతాలేవి జరగలేదు. కేవలం ఛాన్సులు అందుకోవడం వరకే పరిమితమైంది తప్ప! సక్సెస్ కు మాత్రం ఇంకా దూరంలోనే ఉంది. 2026 ఫిబ్రవరికి రకుల్ కి పెళ్లై రెండేళ్లు పూర్తవుతుంది. మరి ఈ శుభ సందర్భంలో కొత్త మార్పు ఏదైనా చోటు చేసుకుంటుందేమో చూడాలి.

**ఆ సినిమా రిలీజ్ లేనట్లేనా:**

కానీ రకుల్ ప్రీత్ సింగ్ ఏడాది గ్రాఫ్ చూస్తే అవకాశాల పరంగానూ బాగా డౌన్ లో కనిపిస్తుంది. ด

ఈ ఏడాది అమ్మడు కేవలం రెండు సినిమాల్లోనే నటించింది. %-%మేరీ హాస్బెండ్ కీ బివీ%-% అనే చిత్రంలో నటించింది. అలాగే దేదే ప్యార్ దే 2 లోనూ నటించింది. ఈరెండు ఇప్పటికే రిలీజ్ అయ్యాయి. కానీ వాటి ఫలితాలు నిరాశపరిచాయి. %-%ఇండియన్ 3%-% లోనూ నటించింది. కానీ ఆ సినిమా ఇంత వరకూ రిలీజ్ కు నోచుకోలేదు. వాస్తవానికి ఏడాది ఆరంభంలోనే రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది గానీ కొత్త ఏడాది వస్తున్నా? రిలీజ్ అవ్వలేదు.

**2026 లో రకుల్ జోరు తగ్గేనా?**

దీంతో రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు మొదలయ్యాయి. దర్శకుడు శంకర్ వరుస పరాజయాల్లో ఉన్న నేపథ్యంలో రిలీజ్ చేస్తే సక్సెస్ అవుతుందా? లేదా? అన్న ఆందోళన కూడా నిర్మాతల్ని వెంటాడుతుంది. దీంతో సినిమా ల్యాబ్ కే పరిమితమైంది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఉంది ఒకే ఒక్క చిత్రం. అదే %-%పతీ పత్నీ ఔర్ వాహ్ దూ%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా నత్త నడకన జరుగుతోంది. అన్ని పనులు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మరి కొత్త ప్రాజెక్ట్ ల సంగతేంటి? అంటే ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com